

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 4 | జూలై | 2025 | పేజీలు : 18


## నేడు కాంగ్రెస్ సభ

ఎల్బీ స్టేడియంలో గ్రామ శాఖ అధ్యక్షుల సమ్మేళనం

హాజరు కానున్న ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి

పార్టీ విలేజ్ ప్రెసిడెంట్లతో తొలిసారి పార్టీ ప్రెసిడెంట్ మీటింగ్

విజయవంతం చేయాలని దిశా నిర్దేశం చేసిన కుడా చైర్మన్, ఎమ్మెల్యేలు

2 లో



ఉగ్ర ప్రభ అవతారంలో దర్శనమిచ్చిన

## శ్రీ భద్రకాళి అమ్మవారు



ఎనిమిదవ రోజుకు చేరుకున్న శాకంబరి నవరాత్ర మహోత్సవాలు

3 లో

# ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు అందడం లేదని సోషల్ మీడియాలో ప్రశ్నించిన యువకుడు



- తమనే ప్రశ్నిస్తారా అంటూ కొంతమంది కాంగ్రెస్ నేతల బెదిరింపులు, పోలీసులకు ఫిర్యాదు
- యువకుడిని రాత్రివేళ పోలీస్ స్టేషన్ కు తరలించేందుకు పోలీసుల ప్రయత్నం
- అడ్డుకున్న గ్రామస్తులు రాత్రి వేళ సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు
- తెల్లవారి స్టేషన్ కు రావాలని పోలీసుల ఆదేశం
- మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య
- యువకుడి మృతికి కాంగ్రెస్ నేతలు, పోలీసులు కారణమంటూ గ్రామ జాతీయ రహదారిపై గ్రామస్తుల రాస్తారోకో

ములుగు, సూర్య ప్రతినిధి జులై 3 (మేజర్ న్యూస్)...

సోషల్ మీడియా వేదికగా ఇందిరమ్మ ఇల్లు అనార్హులకే వస్తున్నాయని, అర్హులకు న్యాయం జరగడం లేదంటూ ప్రశ్నించిన పాపానికి యువకుడు బలవన్మరణం చెందాల్సిన దుస్థితి జిల్లాలోని గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చల్వాయి గ్రామానికి చెందిన మిగతా 2లో..







## మేడారం మహా జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

వసతుల సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలి

మేడారంలో చేపట్టే పనులు శాశ్వతంగా నిలిచేలా ఉండాలి

పక్కా ప్రణాళిక తో ముందుకు వెళ్ళాలి

కమిటీ క్షేత్ర స్థాయిలో పరిశీలించి మాస్టర్ ప్లాన్ నివేదిక సమర్పించాలి

రాష్ట్ర ఎండోమెంట్స్ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్

2 లో






# ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు అందడం లేదని

## సోషల్ మీడియాలో ప్రశ్నించిన యువకుడు



మొదటి పేజీ తరువాయి..

చుక్క రమేష్ (23) చిన్నప్పుడే తల్లిదండ్రులు చనిపోవడంతో తన చెల్లితో అమ్మమ్మ సహకారంతో గత కొంతకాలంగా గ్రామంలోనే ఉంటున్నాడు. మధ్యలో బ్రతుకుతెరువు కోసం హైదరాబాద్ కు వెళ్లినప్పటికీ చివరికి వృద్ధాప్యంలో ఉన్న అమ్మమ్మ కు చేదోడువాదోడుగా ఉండాలని తిరిగి గ్రామానికి వచ్చాడు. ఈ క్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు నిరుపేద అయిన తనకు ఇల్లు రాలేదని, గ్రామంలో అర్హులకు ఇల్లు రావడం లేదని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. దీంతో స్థానిక నేతల నుండి హెచ్చరికలు రావడంతో రమేష్ సమస్యను వదిలేశాడు. ఈ క్రమంలో తిరిగి మరోసారి సోషల్ మీడియా వేదికగా వాట్సాప్ గ్రూపులో తిరిగి ప్రశ్నించారు. ఈ క్రమంలో కొంతమంది కాంగ్రెస్ నేతలు పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడంతో బుధవారం రాత్రి ఇద్దరు కానిస్టేబుల్స్ చుక్క రమేష్ ఇంటికి చేరుకొని పోలీస్ స్టేషన్ కు తరలించేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో స్థానికులు రాత్రి వేళ పోలీస్ స్టేషన్ కు ఎందుకని, పొద్దున్నే పంపిస్తామని బ్రతిమిలాడడంతో పోలీసులు చుక్క రమేష్ మొబైల్ ఫోన్ ను పోలీసులు తీసుకు వెళ్లినట్టు సమాచారం. అంతే కాకుండా ఉదయమే పోలీస్ స్టేషన్ కు రావాలని ఆదేశాలు జారీ చేయడంతో తీవ్ర మనస్తాపం చెందిన చుక్క రమేష్ తాను తప్పు చేశానని కొంతమంది అసత్య ప్రచారాలు చేస్తూ కేసు పెట్టారని అందుకే మనస్తాపంతో చనిపోతున్నానని అమ్మమ్మ, చిన్నమ్మ నన్ను మన్నించాలంటూ సూసైడ్ లెటర్ రాసి గురువారం ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో ఆగ్రహం చెందిన స్థానికులు, గ్రామస్తులు చుక్క రమేష్ మృతదేహంతో జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేశారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని నిరుపేదలకు గ్రామంలో అన్యాయం జరుగుతుందని ఆందోళన చేశారు. ఈ క్రమంలో బాధ్యతను పక్షాన బిఆర్ఎస్, సిపిఎం నేతలు ఆందోళన చేయడంతో జాతీయ రహదారిపై రవాణా స్తంభించింది. బాధితునికి మేలు చేసేందుకు తాము అండగా నిలుస్తామని పస్రా ఎస్సై అచ్చ కమలాకర్ బాధితులకు పూర్తి భరోసా ఇవ్వడంతో బాధితులు శాంతించి రాస్తారోకో విరమించారు. రాస్తారోకో నేపథ్యంలో ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పెద్ద ఎత్తున పలువురు సిఐలు, ఎస్ఐలు బందోబస్తు నిర్వహించారు.

### పోలీసులు స్వాధీనం చేసుకున్న ఫోన్ తిరిగి ఎలా వచ్చింది...?

ములుగు, సూర్యప్రతినిధి జులై 3 (మేజర్ న్యూస్): జిల్లాలో సంచలనంగా మారిన యువకుడి ఆత్మహత్య వ్యవహారంలో కీలక మలుపులు జరిగాయి. బుధవారం రాత్రి పోలీసులు స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్ తిరిగి గురువారం ఉదయం ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థలంలో పోలీసులు ఎలా స్వాధీనం చేసుకున్నారంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేస్తున్నారంటూ ఫిర్యాదు రావడంతో బుధవారం రాత్రి పసర పోలీస్ కానిస్టేబుల్ చుక్క రమేష్ మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్టు స్థానికులు తెలిపారు. గురువారం ఉదయం రమేష్ ఆత్మహత్య విషయం జరిగిన తర్వాత పసరా ఎస్సై అచ్చ కమలాకర్ ఆత్మహత్య సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న క్రమంలో తిరిగి మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. పోలీసులు స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్ తిరిగి ఎలా సంఘటన స్థలంలో చేరిందో అర్థం కావడం లేదని, తన ఫోన్ పోలీసులు తీసుకున్నారని పక్కనున్న వ్యక్తి ఫోన్ తో అమ్మమ్మతో మాట్లాడినట్టు స్థానికులు తెలిపారు. అయితే పోలీసులు తిరిగి మొబైల్ ఫోన్ ఆత్మహత్య చేసుకున్న ప్రదేశంలోనే దొరికిందంటూ చెప్పడం గ్రామస్తులను ఆశ్చర్యానికి గురిచేసింది.

# నేడు కాంగ్రెస్ సభ

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 03, మేజర్ న్యూస్: నేడు ఎల్బీ స్టేడియంలో గ్రామ శాఖ అధ్యక్షులతో నిర్వహించే సమ్మేళ సభకు ఉమ్మడి జిల్లా నుండి భారీ సంఖ్యలో తరలి వెళ్లడానికి నేతలు సిద్ధం అ య్యారు. నేడు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే సభ కు పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ రాష్ట్ర ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ లు హాజరు కానున్నారు. ఖర్గే సభ ను విజయవంతం చేయాలని కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు నేతలకు దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గానికి చెందిన మండల , గ్రామ స్థాయి నాయకులు పాల్గొనే సమావేశానికి వారు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రతి అసెంబ్లీ ని యోజకవర్గం నుండి కనీసం 500 మందిని తరలించాలని నియోజకవర్గ ఇంచార్జ్ లకు లక్ష్యాన్ని నిర్ణయించినట్లు సమాచారం. నేడు హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో జరిగే సభకు పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , సీఎం రేవంత్ రెడ్డి హాజరు కానున్నారు. దేశంలోనే తొలిసారిగా కాంగ్రెస్ విలేజ్ ప్రెసిడెంట్ల తో పార్టీ చీఫ్ నేరుగా సమావేశమై ప్రసంగించనున్నట్లు నేతలు తెలిపారు. అందుకే ఈ సభ ను ప్రతిష్టాత్మకంగా తీసుకొని గ్రాండ్ సక్సెస్ చేయాలని నేతలు స్పెషల్ ఫోకస్ పెట్టారు. సభకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ శాఖల



అధ్యక్షులు, మండల నియోజకవర్గ , జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు తరలి రానున్నట్లు తెలిపారు. సభా వేదిక నుంచే గ్రామ శాఖ అధ్యక్షులతో ఖర్గే నేరుగా మాట్లాడుతారు. బూత్ స్థాయిలో పార్టీని ఎలా బలోపేతం చేయాలనే దానిపై దిశా నిర్దేశం చేయనున్నారు.

# మేడారం మహా జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి





తాడ్వాయి జూలై 03మేజర్ న్యూస్ సూర్య : రెండేళ్లకోసారి జరిగే మేడారం మహా జాతర సందర్భంగా చేపడుతున్న పనులు శ్వాశతంగా నిలిచేలా పనులను పూర్తి చేయాలని, ప్రతి జాతరకు వందల కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ పనులు చేపడుతున్నమని తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్యర్ అన్నారు.గురువారం తాడ్వాయి మండలంలోని మేడారం ఐటీడీఏ గెస్ట్ హౌస్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్స్ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అడ్వైజర్ గోవిందహరిలతో కలిసి సమ్మక్క సారలమ్మ మహా జాతర, 2026 పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యద ర్శి మాట్లాడుతూ మేడారం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుం డా సౌకర్యాల ఏర్పాటు కొరకు స్టూడియో వన్ ఆర్కిటెక్టర్ రూపొందించిన మాస్టర్ ప్లాన్ పై క్షేత్ర స్థాయిలో పరిశీలన, పూజారులు,అధికారులతో చర్చించుటకు సమావేశ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మేడారం వచ్చే భక్తుల సౌకర్యార్థం చేపట్టే పనుల మాస్టర్ ప్లాన్ నివేదికను కమిటీ క్షేత్ర స్థాయిలో పరిశీలించి,పక్క ప్రణాళిక తో రూపొందించాలని అన్నారు. కోటిన్నర భక్తులు హాజరయ్యే ఈ నాలుగు రోజుల జాతరకు జిల్లా యంత్రాంగం తగిన





ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని,గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చెయ్యాలని అన్నారు.ప్రతి జాతరకు కోట్ల రూపాయలతో పనులు చేపడుతు న్నమని ప్రతి పనిని నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు.అంతుముందు జంపన్న వాగు,చిలుకలగుట్ట, కన్నెపల్లి లోని సారలమ్మ దేవాలయం ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్,ఎండోమెంట్ అడ్వైజర్ గోవిందా హరి తో కలిసి మేడారంలోని సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకోగా సమ్మక్క సారలమ్మ పూజారులు డోలు వాయిద్యాలతో స్వాగతం పలికి గద్దెలపైకి తోడుకొని వెళ్లారు. అనంతరం వారు అమ్మవాళ్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు వారికి పూజలు,దేవాదాయ శాఖ అధికారులు శేషా వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు,ఆర్డీఓ వెంకటేష్,ఏ పి ఓ వసంత రావు, డిపిఓ దేవరాజ్,డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబు,ఈ ఓ వీరస్వామి, ఎంపీడీవో సుమనావాణి,పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు,పూజారులు, సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఉగ్ర ప్రభ అవతారంలో దర్శనమిచ్చిన

## శ్రీ భద్రకాళి అమ్మవారు



హనుమకొండ, జూలై 03, మేజర్ న్యూస్ సూర్య: శ్రీ భద్రకాళి దేవస్థానం లో శాకంబరి నవరాత్ర మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహి స్తున్నారు. నవరాత్ర మహోత్సవాలు గురువారం నాటికి ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. తిథి అష్టమి జ్యోతిశ్శాస్త్రం ప్రకారం ఈ తిథికి ఆదిదేవుడు శంకరుడు అట్లాగే దశ మహా విద్యలలోని కాళీ క్రమాన్ని అనుసరించి అష్టమికి అధిదేవత ఉగ్రప్రభా, షోడశీ క్రమానుసారం త్వరితామాత నిత్యా ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం పూర్తి చేసిన పిమ్మట అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్చాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి 'ఉగ్రప్రభా' గాను షోడశీ క్రమాన్ని అనుసరించి జ్ఞానశక్తిని త్వరితామాత' గాను అంకరించి పూజారాధనలు నిర్వహించారు. అమ్మవారి విభూతియైన ఉగ్రప్రభా మాతకే ప్రత్యంగిరా అను నామాంతరం కూడా ఉంది. ప్రళయ కాలము నందలి అగ్నితో సమములగు శరీర కాంతులతో ప్రకృతిని, ప్రాణికోటిని బాధించే శక్తులను ఈ మాత నుండి ప్రజ్వల్లిల్లే ప్రళయ కాలాగ్ని వంటి బ్వాలలు సంహరిస్తాయన్నారు. పాడి పంటలకు కీడు తల పెట్టు అసురీ శక్తులను నశింపజేస్తుంది. జన్మ జన్మాంతరముల నుండి సంక్రమించిన పాపం వల్ల భూత గణముచే పీడింప బడుచున్న జీవుల పాపమును నశింపజేసి మనుష్మలను పీడిస్తున్న అసురీ శక్తులను దూరం చేసి కాళికా భక్తులకు వరాలిస్తుంది. ఈ మాత సకల విధముల అభయమును ప్రసాదించి భక్తుల మనోరథములీడేరుస్తుందని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. దేవాలయములో శాకంబరి రోజున జరుప వలసిన ఏర్పాట్ల నిమిత్తం అత్యవసర సమావేశము ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగ్ సతీష్, మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, గాండ్ల స్రవంతి, పాలడుగు అంజనేయులు, కారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ రావు, ఈ.ఓ శ్రీమతి శేషభారతి, మట్వాడ సి.ఐ గోపి, ట్రాఫిక్ ఎస్.ఐ సాయికిరణ్ నేతృత్వంలో ఆలయమునకు విచ్చేయు భక్తులకు క్యూలైన్లు, మంచినీటి వసతి , ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జరుప వలసిన ఏర్పాట్ల పై చర్చించారు. ఈ నెల 10వ తేదీన శాకంబరి రోజున అమ్మవారి దర్శనమునకు విచ్చేయు భక్తులు పాలిటెక్నిక్ ప్రక్కగా ప్రవేశించి దర్శనం అనంతరం కాపువాడ మీదుగా వెళ్ళుటకు వన్ వే ఏర్పాటు చేయుటకు నిర్ణయించారు. అనంతరం దేవాలయములో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా దేవాలయ ఈఓ , ధర్మకర్తలు ఉసిరి, మందార మరియు వివిధ పూల మొక్కలు నాటారు.

### సైబర్ నేరగాళ్లు చేసే ఫోన్ కాల్స్ పట్ల

## అప్రమత్తంగా ఉండాలి

### పరకాల మున్సిపల్ కమిషనర్ కె. సుష్మ



పరకాల, జూలై 03, మేజర్ న్యూస్: సైబర్ నేరగాళ్లు చేసే ఫోన్ కాల్స్ పట్ల వ్యాపారస్తులు, ప్రజలు, గృహయజ మానులు అప్రమత్తంగా ఉం డాలని పరకాల మున్సిపల్ కమిషనర్ కె. సుష్మ అన్నారు. పరకాల మున్సిపల్ కార్యాల యంలో అన్ లైన్ ప్రక్రియ ద్వారా పొందే ట్రేడ్ లైసెన్స్ , ఇంటి పన్ను, ఇతర పన్నులు చెల్లింపు చేయుటకు కార్యాల య కమిషనర్, ఇతర అధికారులు ద్వారా ఎలాంటి ఫోన్ కాల్స్ చేయ డం జరగదన్నారు. అన్ లైన్ ద్వారా ట్రేడ్ లైసెన్స్ మంజూరు చేస్తా మని , లేక ఇతర పన్నులు చెల్లించాలని చెప్పే వారి పట్ల అప్రమ త్తంగా ఉండాలని వ్యాపారస్తులను , గృహ యజమానులను, ప్రజలను ఆమె కోరారు. మున్సిపల్ కార్యాలయం నుండి ఎలాంటి అధికారి ఫోన్ కాల్స్ చేయరన్నారు. నకిలీ కాల్స్ వస్తే వెంటనే పోలీస్ శాఖ కు గాని మున్సిపల్ అధికారులకు గాని తెలుపాలని కమషనర్ సుష్మ తెలిపారు.

# సోక్ పిట్ లను ప్రతి ఒక్కరూ తప్పని సరిగా నిర్మించాలి

### ఎరువులు, విత్తనాల విక్రయాల వివరాలు నమోదు చేయాలి

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం గా చేపట్టాలి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

లింగాల ఘన్ పూర్ జూలై 03, మేజర్ న్యూస్ సూర్య: సోక్ పిట్ లను ప్రతి ఒక్కరూ తప్పని,సరిగా నిర్మించాలని, ఎరువులు విత్తనాల విక్రయాల వివరాలు నమోదు చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. గురువారం లింగాల ఘనపూర్ మండలంలో కలెక్టర్ పర్యటించి మ్యాజిక్ సోక్ పిట్ నిర్మాణాలను, ఫర్టిలైజర్ షాపును, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను తనిఖీ చేశారు. సోక్ పిట్ నిర్మాణాన్ని పరిశీలించి ప్రతి ఒక్కరూ



నిర్మించుకునేలా చర్యలు తీసుకోవా లన్నారు. భూగర్భ జలాలను పరిరక్షించుకునేందుకు సోక్ పిట్ ల నిర్మాణాలు అవసరమన్నారు.చుక్క నీరు కూడా వృధాగా పోనీయ రాదని, భూగర్భ జలశాతం పెంపుకు కృషి చేయాలన్నారు. ఫెస్టిలైజర్ షాప్ ను తనిఖీ చేశారు. ధరల పట్టికను ప్రదర్శింప చేయాలన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలను విక్రయించే టప్పుడు రిజిస్టర్ లో ఊరు, పేరు, సెల్ నెంబర్ లను నమోదు చేయాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.




అనంతరం బండ్ల గూడెం లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చును ఆడిగి తెలుసుకున్నారు. ఏ సామాగ్రికి ఎంత ఖర్చు చేస్తున్నారని లబ్దిదారుల నుండి తెలుసుకుంటూ ఖర్చు తగ్గించుకుంటూ ఇంటి నిర్మాణం చేపట్టాలన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రవీందర్, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నర్చరింగ్ నైబర్హుడ్స్ ఛాలెంజ్ 2.0 వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కమిషనర్

### మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లో నిర్వహణ

వరంగల్ టౌన్, జూలై 03, మేజర్ న్యూస్ సూర్య: నర్చరింగ్ నైబర్హుడ్స్ ఛాలెంజ్ 2.0 లో భాగం గా కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్ మంత్రిత్వ శాఖ (డబ్ల్యూ ఆర్ ఐ) ప్రతినిధి అరుణిమ సేథ్ డిల్లీ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ప్రధాన కార్యాలయం నుండి పాల్గొన్నారు.స్మార్ట్ సిటీస్ మిషన్ లో భాగం గా , మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్ బెర్నార్డ్ వాన్ లీర్ ఫౌండేషన్ ఇండియా సహకారంతో నిర్వహించే ఈ కార్యక్రమం లో





చిన్నపిల్లల తో పాటు వారి సంరక్షకుల ఆరోగ్యం శ్రేయస్సును ప్రోత్సహించడం ఎంపిక చేయబడిన నగరాలు ప్రజా స్థలాల లో పార్కులు ఏర్పాటు చేయడం జరుగుతుంది. బల్దియా పరిధి లోని వివిధ ప్రాంతాల్లో 5 పార్కు లను ఏర్పాటు చేయాలని డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధి సూచిస్తూ అందుకు అనుగుణం గా కార్యచరణ సిద్ధం చేయాలని కమిషనర్ కు సూచించారు. అనంతరం కమిషనర్ నర్చరింగ్ నైబర్హుడ్స్ ఛాలెంజ్ 2.0 నిర్వహణకు సంబంధించిన కార్యచరణ సంబంధ అంశాలను డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులను అడిగి నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో ఈ ఈలు రవికుమార్, మాధవి లత , డి ఈ లు కార్తీక్ రెడ్డి, రోజా రాణి ,స్మార్ట్ సిటీ పి ఎం సి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు

# విస్తృత ప్రజా భాగస్వామ్యంతోనే సమర్థ విపత్తు నిర్వహణ

### ఎన్డీఎంఏ జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్

### కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి జిల్లా విపత్తును ఎదుర్కొనే

### చర్యలపై అధికారులతో సమీక్షించిన ఎన్డీఎంఏ అధికారుల బృందం




వరంగల్, జూలై 03, మేజర్ న్యూస్ సూర్య: విస్తృత ప్రజా భాగస్వామ్యంతోనే సమర్థ విపత్తు నిర్వహణ సాధ్యమని జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ(ఎన్డీఎంఏ) సీనియర్ అధికారుల బృందం పేర్కొంది. ఎన్డీఎంఏ జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్ , అండర్ సెక్రటరీ అభిషేక్ బిశ్వాస్, సీనియర్ కన్సల్టెంట్లు వసీం ఇక్బాల్, డాక్టర్ గౌతమ్ కృష్ణా, సంద్రా, అనుపమా, గురువారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక నవీకరణ, డిజాస్టర్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ కార్యకలాపాలు, విపత్తు ముప్పు తగ్గింపుతో పాటు భవిష్యత్తు విపత్తులను ఎదుర్కొనే వ్యవస్థ పటిష్టత తదితర అంశాలపై సమీక్షించి, సమన్వయ శాఖల అధికారులతో చర్చించారు. మాక్ డ్రిల్స్ నిర్వహణ సామర్థ్య నిర్మాణంపై అధికారులకు శిక్షణ, సమన్వయం వంటి అంశాల్లో జిల్లాలో చర్యలపై కూడా చర్చించారు. వరదల సమయంలో బాధితులకు చేయూతనివ్వడం, పునర్నిర్మాణ చర్యల్లో అధికార యంత్రాంగం చూపిన చొరవను కూడా బృందం సభ్యులు ప్రశంసించారు. ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనే సరైన సన్నద్ధత విషయంలో ప్రతి శాఖ తమదైన ప్రత్యేక విపత్తు నిర్వహణ ప్రణాళికలను రూపొందించడం కీలకమని చెప్పారు. చట్ట ప్రకారం కొత్తగా పట్టణ విపత్తు నిర్వహణ అథారిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. ప్రకృతి



వైపరీత్యాలపై రియల్టైమ్ హెచ్చరికల వ్యవస్థలో సచేత్ కీలక మైలురాయి అని, ఈ యాప్ పై అధికారులతో పాటు ప్రజలకు ముఖ్యంగా గ్రామస్తులలో అవగాహన కల్పించాలని సూచించారు. విపత్తు నిర్వహణ ప్రణాళికలో ఏఐ, డ్రోన్ టెక్నాలజీ వంటి సాంకేతికతలను పొందుపరచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆపద మిత్ర, ఇతర వలంటీర్ సేవలకు ముఖ్యంగా యువతను ప్రోత్సహించాలని ఎన్డీఎంఏ అధికారుల బృంద సభ్యులు పేర్కొన్నారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో విపత్తు నిర్వహణ ప్రణాళికలతో పాటు జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి మరియు జాతీయ విపత్తు తగ్గించే నిధిని కూడా అందిస్తుందని తెలిపారు. అనంతరంజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో ప్రకృతి విపత్తులు సంభవించి నప్పుడు వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు, జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక రూపొందించడం జరిగిందని, విపత్తుల సమయంలో చేపట్టే చర్యలు, సహాయక చర్యలు, పునరావాస కార్యక్రమాలను వివరించారు. అన్ని శాఖలు సమన్వయంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. గత సంవత్సరం వరదల వల్ల ఆకేరు వాగు నీటి వరద వల్ల 40 మంది ప్రయాణికులతో ఉన్న బస్సు నీటిలో దిగ్బంధం కాగా స్థానికుల సహకారంతో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా బయటికి రావడం జరిగిందన్నారు. గోదావరి, కృష్ణ నదుల మధ్యలో వరంగల్ జిల్లా ఎత్తైన ప్రదేశంలో ఉన్నందున వరద ముప్పులేదని, అధిక వర్షాలు కురవడం వల్ల వరద సంభవించే అవకాశం ఉందని, అందుకు నగరంలోని ప్రధాన నాలాలను డీసిల్టేషన్ చేయడం జరిగిందన్నారు. జిల్లా యంత్రాంగం ద్వారా ఆపద మిత్ర కింద 179 వాలంటీర్లను శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈసారి జిల్లాలో ముందస్తుగా జూన్ నుంచి వర్షాలు కురుస్తున్నందున అధికంగా వర్షాలు పడే అవకాశం ఉందని, విపత్తులు రాకముందే ముందస్తు చర్యలలో భాగంగా జిల్లాస్థాయిలో అన్ని మండలాలు, గ్రామస్థాయిలో కమిటీలను తహసీల్దార్ అధ్యక్షతన ఏర్పాటు చేశామని, అదనపు కలెక్టర్ను విపత్తుల జిల్లా నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. వరద ముంపు ప్రాంతాల్లోని గ్రా మాలపై ప్రత్యేక దృష్టి సారించామని, శిథిలావస్థలో ఉన్న గృహాలను, పాఠశాలలను ముందస్తుగానే గుర్తించి అవరమైతే వారిని ఇతర ప్రాంతాలకు తరలిస్తామని కలెక్టర్ తెలిపారు. తక్షణ సహాయార్థం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో రెస్పాన్స్ టీమ్లను చేయడం జరిగిందన్నారు. నగరంలో శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి, నోటీసులు అందించి, గృహాలను తొలగించడం జరుగుతుందన్నారు. 2023లో వరదలు సంభవించినప్పుడు 2200 మందిని పునరావాస కేంద్రాలకు తరలించి వారికి ఉచితంగా భోజనం, దుప్పట్లు ఇతర సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. అగ్నిమాపక, పంచాయతీ, వైద్య ఆరోగ్య, పశుసంవర్ధక శాఖ, పోలీస్, వ్యవసాయ శాఖల ద్వారా వరదలు సంభవించినప్పుడు చేపట్టే చర్యలపై ఆయా శాఖల అధికారులు వివరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# గోశాలకు 20వేల విరాళం

### తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్

### హనుమండ్ల తిరుపతిరెడ్డి



తొర్రూరు:జులై 3 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక పట్టణ కేంద్రం లో గోశాల షెడ్డు నిర్మాణానికి తొరూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి 20వేల రూపాయల విరాళం అందజేయడం జరిగింది. గురువారం ఈ సందర్భంగా తిరుపారెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి మూగజీవాల పట్ల ప్రేమను కలిగి ఉండాలని ఆయన అన్నారు. దేశంలోనే గోవును దైవంతో సమానంగా గుర్తిస్తున్నామని ఆయన తెలిపారు. సమాజంలో గోవులను రక్షిస్తూ భావితరాలకు గోమాతను స్ఫూర్తిగా అందించాలని ఆయన తెలిపారు. గోవులను రక్షించడం మూలంగా పర్యావరణానికి మానవ మనుగడకు మూలాధారమన్నారు. కావున ప్రతి వ్యక్తి గోరక్షణకు కృషిచేసి సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలన్నారు. గోరక్షణ కోసం నాలాంటి దాతలు ముందుకు రావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

---

# ప్రతి విద్యార్థి భవిష్యత్ ఉపాధ్యాయుల మీదే ఆధారపడి ఉంది

### పాఠశాలకు సంబందించిన అన్ని అంశాలను

### ఆన్లైన్ లో నమోదు చేయాలి

### విద్యార్థుల ఉన్నతికై నిరంతర సమీక్షలు,రివ్యూలు

### పదవ తరగతి అయిపోయిన విద్యార్థి ఇంటర్ లో చేరాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





జనగామ సూర్య ప్రతినిధి, జూలై 03, మేజర్ న్యూస్ సూర్య: 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో బడిబాట నమోదు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ పంపిణి, అకాడమీక్ క్యాలెండర్, పదవ తరగతి అయిపోయిన విద్యార్థులు ఇంటర్మీడియట్ లో చేరడం, ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్ష లకై ముందస్తు కార్యాచరణ తదితర అంశాల మీద అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్,డి ఈ ఓ లతో కలిసి ఎమ్. ఈ. ఓ, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి భవిష్యత్ ఉపాధ్యాయుల మీద ఆధార పడి ఉన్నద న్నారు. విద్యార్థులు ప్రతి రోజూ పాఠ శాల కి వచ్చేలా రెగ్యులర్ గా మనటరింగ్ చేసి ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. టీచర్స్ ల అటెండెన్స్ కి సంబందించి ప్రతీ రోజూ నివేదిక సమర్పించాలన్నారు. అత్యవసరం ఉంటేనే టీచర్ లు లీవ్ పెట్టాలని, పాఠ్యంశాల బోధన కి ఇబ్బంది కలగకుండ లీవ్ మేనేజ్మెంట్ చేసుకోవాలన్నారు .మధ్యాహ్న భోజనం మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని స్పష్టం చేశారు. అలాగే ఏ విద్యార్థి సీజనల్ వ్యాధులు బారిన పడకుండా శానిటేషన్ పక్కాగా ఉండాలని, ప్రతీ స్కూల్ పరిశుభ్రం గా ఉండాలన్నారు.కిచెన్ రూమ్ కూడా నీట్ గా ఉండాలని, వంట కి ఉపయోగించే నీరు శుభ్రం గా ఉండాలన్నారు. కూరగాయలను కూడా ఒకటికి రెండు సార్లు కడిగి వంట కి వాడాలని తెలిపారు.కొత్తగా అడ్మిషన్ గా తీసుకున్న విద్యార్థులు ముందు బెంచ్ లో కూర్చునేలా చేయాలనీ ఏ బి సి క్యాటగిరి ని పాటించాలన్నారు. పదవ తరగతి విద్యార్థి ఇంటర్మీడియట్ లో చేరేలా మనటారింగ్ చేయాలని తెలిపారు.జులై 10 వ తేదీ లోపు ఏ విద్యార్థి ఏ కాలేజ్ లో జాయిన్ అయ్యారో దానికి సంబందించిన నివేదిక ఇవ్వాలన్నారు. పాఠశాల స్థాయి నుంచే కేరిర్ గైడన్స్ ఉండాలని , బాలికలకు, బాలుర లకు క్రీడలలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. ప్రతి పాఠశాల లలో కనీసం 3 సోక్ పిట్స్ నిర్మించాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమం లో భాగం గా అన్ని పాఠశాల లలో మొక్కలను నాటాలన్నారు . నషా ముక్త భారత్ భాగం గా హైస్కూల్ విద్యార్థుల మీద ఫోకస్ పెట్టాలన్నారు. వారి బ్యాగ్ లను ఎప్పటికప్పుడు చెక్ చేయాలని తెలిపారు.మండల వారిగా మ్యాపింగ్ చేసుకుని అవసరం ఉన్న వాళ్ళని హాస్టల్లో జాయిన్ చేపించాలన్నారు. అంగన్వాడీ పాఠశాలలో బోధన తీరు మెరుగు పడాల న్నారు. సమావేశం లో వివిధ విభాగల కో ఆర్డినేటర్లు, అన్ని పాఠశాల ల కేజీవిబీ, మాడల్ స్కూల్ హెడ్ మాస్టర్ లు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధి, టిబి నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 3,మేజర్ న్యూస్ (సూర్య): క్షయ వ్యాధి, టిబి నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు .గురువారం సాయంత్రం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైద్య విభాగానికి చెందిన ఉన్నతాధికారులతో జిల్లాలో క్షయ వ్యాధి, టిబి నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అందుకు జిల్లాలో తీసుకుంటున్నటు వంటి కార్యక్రమాలపై టిబి ముక్త్ భారత్ అభియాన్, కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశం నుంచి క్షయ వ్యాధిని 2030 వరకు నివారించాలనే ఉద్దేశంతో దేశవ్యాప్తంగా ఇంటెన్సిఫైడ్ టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్నటువంటి మొత్తం వనరబుల్ పాపులేషన్ 1,66,205 మందిని స్క్రీనింగ్ చేసి పది రకాల టీవీ లక్షణాలు అయినటువంటి దగ్గు, జ్వరము, చాతిలో నొప్పి, తెమడలో రక్తం పడటం, నీరసం, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గడం, గతంలో ఏదైనా ఆరోగ్య సమస్యలు, శారీరక ఆరోగ్యంలో ఆకస్మిక మార్పు, ఏదైనా శరీర భాగాల్లో వాపు రావడం వంటి





లక్షణాలున్న వారికి ఎక్స్రే, తెమడ పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగితే చికిత్స అందించడం జరుగుతుంది. ఇందులో భాగంగా జిల్లాలోని వివిధ శాఖలు పంచాయతీ, విద్య, గ్రామీణ అభివృద్ధి, ఐసిడిఎస్, మున్సిపాలిటీ, మెప్మా శాఖల సమన్వయంతో ముందుకెళ్లడం జరుగుతుంది. జిల్లాలో ఉన్నటువంటి 171 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ల ద్వారా రెండు టీములుగా విభజించి తెమడ పరీక్షలను తీవ్రతరం చేయడం జరుగుతుంది. లక్షణాలు ఉన్నటువంటి వారిని 102 వెహికిల్ సహకారంతో క్యాంపు నుంచి జి జిహెచ్ మహబూబాబాద్ కు,సీ ఎహెచ్ సీ గార్ల కు తరలించి ఎక్స్రే పరీక్షల నిర్వహిస్తున్నాం. వ్యాధిగ్రస్తులకు నిక్షయ్ పోషణ యోజన కార్యక్రమం ద్వారా చికిత్స తీసుకున్నాన్ని రోజులు ప్రతి నెలకు 1000 రూపాయలు డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్స్ఫర్ ద్వారా వారి బ్యాంకు ఖాతాకు జమ చేయడం జరుగుతుంది. ఇట్టి డబ్బులు తో వారు పోషకాహార పదార్థాలను కొనుగోలు నాకు ఉపయోగించుకుంటారు. దాతలు సహకరించగలరు చికిత్స తీసుకుంటున్నటువంటి క్షయ వ్యాధిగ్రస్తులకు దాతల సహకారంతో ఆరు నెలలకు గాను ఫుట్ బాస్కెట్స్ అందించడం జరుగుతుంది. జిల్లాలో ఎవరైనా దాతలు ఉంటే జిల్లా క్షయ విభాగాన్ని సంప్రదించి నిక్షేమిత్రగా పేరు నమోదు చేసుకుని క్షయ వ్యాధి గ్రస్తులకు ఫుట్ బాస్కెట్స్ అందించగలరనీ ఆయన కోరారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, డాక్టర్ వెంకట్ రాములు, డాక్టర్ ప్రమీల రావు, డాక్టర్ సుధీర్, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఇంచార్జ్ వెల్ఫర్ అధికారిని శిరీష, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ అధికారులు బాధ్యత గా విధులు నిర్వహించాలి

### బల్దియా కమిషనర్, రిటర్నింగ్ అధికారి చాహత్ బాజ్ పాయ్

### బూత్ లెవెల్ అధికారులకు జాతీయ శిక్షణ అవగాహన కార్యక్రమం

వరంగల్ టౌన్, జూలై 03, మేజర్ న్యూస్ సూర్య: బూత్ లెవెల్ అధికారులు బాధ్యత గా విధులు నిర్వహించాలని బల్దియా కమిషనర్,106- వరంగల్ (తూర్పు) నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి చాహత్ బాజ్ పాయ్ అన్నారు.106 -వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలోని బూత్ స్థాయి ఆఫీసర్ల కు వరంగల్ ఐఎంఏ హాల్ లో గురువారం ఏర్పాటు చేసిన జాతీయ శిక్షణ అవగాహన కార్యక్రమంలో ఆర్ ఓ పాల్గొని సమర్థ వంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా బూత్ లెవెల్





అధికారులకు ప్రతి రోజు 50 మంది చొప్పున ఓరియంటేషన్ ప్రోగ్రామ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఓటర్ లిస్ట్ లో ఎలాంటి పొరపాట్లు తప్పులు లేకుండా పకడ్బందీగా తయారు చేయడానికి బూత్ లెవెల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఆ ఇంట్లో 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులతో పాటు చనిపోయిన వారు ఎవరైనా ఉంటే వారి వివరాలను నమోదు చేయాలని తెలిపారు. తప్పులు లేని ఓటరు జాబితా తయారీ లక్ష్యంగా బూత్ లెవెల్ అధికారులు సంసిద్ధంగా ఉండాలని ఓటు నమోదు, తొలగింపు అనునది బి ఎల్ ఓ లు విచారణ తర్వాతే చేపట్టాలని తద్వారా ఎలాంటి తప్పు జరగడానికి ఆస్కారం ఉండదని కమిషనర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో వరంగల్ తహసీల్దార్ మహమ్మద్ ఇక్బాల్, ఎన్నికల డిటి సుబాన్, మాస్టర్ ట్రేని సందీప్ తో పాటు శిక్షకులు కనకయ్య ,నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.



# వర్ష విపత్తును ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సిద్ధం

### ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అధికారుల సూచనలు పాటించాలి

### జిల్లా వ్యాప్తంగా పునర్వాస కేంద్రాలు ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్య ప్రతినిధి జులై 3 (మేజర్ న్యూస్) : జూలై, ఆగస్టు మాసాలలో జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, జిల్లా ప్రజల అప్రమత్తంగా ఉంటూ అధికారులు సూచనలు సలహాలను పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో 61గ్రామాలు ముంపుకు గురి అయ్యే అవకాశం ఉందని, 970 శిథిలావస్థలో ఉన్న ఇండ్ల కుటుంబాల యజమానులను అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని పలు గ్రామాల ప్రజలు భారీ వర్షాల సందర్భంగా వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని, ప్రమాద స్థలాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 800 చెరువులు ఉండగా 13 చెరువుల పెద్దవి ఉన్నాయని, నీటి ప్రాణంతో నిండా చెరువులను ముందస్తుగా గమనించడం జరుగుతుందని వివరించారు. ప్రస్తుత వర్షాకాలంలో లోతట్టు గ్రామాల ప్రజలు జలదిగ్బంధంలో ఉండే పరిస్థితి ఉండడంతో వారికి సరిపడా నిత్యవసర సరుకులను ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉంచుతున్నామని, అధికారులు మొదటి హెచ్చరిక చేయగానే ఆయా గ్రామాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని సూచించారు. వర్షపు విపత్తుని ఎదుర్కోవడానికి పోలీస్, అగ్నిమాపక సిబ్బంది, వైద్యశాఖ, విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశామని, లోతట్టు ప్రాంతాలలోని గర్భిణీ స్త్రీలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వైద్య అధికారులకు తెలిపారు. 58 పునరావాస కేంద్రాలలో 15 వేల మంది ఉండే విధంగా ఏర్పాటు చేశామని, ప్రస్తుత వర్షాకాలంన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు. ఈ పాత్రికేయుల సమావేశంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం. డి. రఫిక్, సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్టులు అందజేసిన టీచర్ రుద్రమదేవి




స్టేషన్ ఘనపూర్, జులై03,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్గిని విద్యార్థులకు పాఠశాల సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయురాలు రుద్రమదేవి గురువారం సుమారు 12 వేల విలువ గల టై, బెల్టులను ప్రదానం చేసారు. ఈ సందర్భంగా రుద్రమదేవి మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో ఉండాలని, ఉన్నత చదువులు చదువుకొని మంచి భవిష్యత్తుని పొందాలని తెలిపారు .ప్రధానోపాధ్యాయుడు లింగమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు యూనిఫామ్ తో పాటు టై బెల్ట్ ధరించి పాఠశాలకు రావాలని, విద్యార్థులు తప్పనిసరిగా సమయపాలన పాటించి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. టై బెల్టు లు బహుకరించిన ఉపాధ్యాయురాలుకు పాఠశాల తరుపున ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మంజుల ,ఉపాధ్యాయులు రుద్ర,రంజిత్ కుమార్,శ్రీనివాస్,రవీందర్,శ్రీనివాస్,మురళి,అనసూయ,సలావుద్దీన్,కృపవమ్మ,సోమేశ్వరి,పీడి గిరెడ్డి ప్రమోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిరిగా నాటాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



పరకాల, జులై 03, మేజర్ న్యూస్ సూర్య: పర్యావరణ పరిరక్షణకు, వాతావరణ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిరిగా నాటాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం దామర మండలం ఓగులాపూర్ గ్రామంలోని సైలని బాబా దర్గాలో అధికారులు, దర్గా పీఠాధిపతి హజ్రత్ పీర్ హాజి ముహమ్మద్ అబ్దుల్ హమీద్ షా మియ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. అంతకు ముందు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటి, వాటిని సంరక్షించే బాధ్యత తీసుకొని, భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలన్నారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు విరివిరిగా చెట్లను పెంచాలన్నారు. వాతావరణం ఆహ్లాదకరంగా ఉండడానికి ప్రధాన కారణం పచ్చదనం అని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలన్నారు. మనందరం కలిసి ఈ బాధ్యతను నిర్వహిద్దాం , పచ్చని భవిష్యత్తును నిర్మిద్దాం అని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముఖ్య నేతలు పాల్గొన్నారు

# మార్కెట్ వైస్ చైర్మన్ పై చర్యలు తీసుకోవాలి



స్టేషన్ ఘనపూర్,జులై 03,మేజర్ న్యూస్ (సూర్య):మహబూబ్ నగర్ మార్కెట్ కమిటీ కార్యదర్శి భాస్కర్ పై బుధవారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దాడి చేసిన సంఘటనను ముక్తకంఠంతో ఖండిస్తూ టిఎన్జివోమార్కెట్ కమిటీ ఉద్యోగుల కేంద్ర సంఘం అధ్యక్షుడు చిలుక నర్సింహ రెడ్డి,కార్యదర్శి ముకురం ఆదేశాల మేరకు జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెట్ కమిటీ ఉద్యోగుల అధ్యక్షుడు స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శి జన్ను భాస్కర్ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో మార్కెట్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్ల కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో సెక్రెటరీ జన్ను భాస్కర్ మాట్లాడుతూ నిత్యం మార్కెట్ అభివృద్ధికి కృషి చేసే మార్కెట్ సెక్రెటరీపై వైస్ ఛైర్మెన్ దాడి చేయడం అమానుషమన్నారు.ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే ఉన్నతాధికారులు వెంటనే స్పందించి వైస్ ఛైర్మెన్ ను పదవి నుంచి తొలగించడానికి అతనిపై చట్టపరమైన కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసన బాధిత సెక్రెటరీ కి సంఘీభావం తెలుపుతూ న్యాయం కోసం ఉద్యోగులంతా ఐక్యతతో నిర్వహించడం జరిగిందన్నారు.మార్కెట్ కమిటీ ఉద్యోగుల భద్రత,సురక్షను నిర్ధారించాలని,వైస్ చైర్మన్ అమర్యాదపు ప్రవర్తనపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎండి అలీ,మల్లేశం,ప్రవీణ్,అనిల్,అశోక్, వెంకటేష్,దడ్వాయిలు లక్ష్మీ నారాయణ,వెంకటేశ్వర్లు,రైతులు, హమలీలు తదితరులు పాల్గొన్నారు.

### నేడు ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి అధ్యక్షుల సభను

# విజయవంతం చేయండి



### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల ,జులై 03 , మేజర్ న్యూస్ సూర్య: నేడు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరుగనున్న ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభను విజయవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు.గురువారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల మండలం, పట్టణం, నడికూడ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో పరిశీలకులుగా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చీట్ల సత్యనారాయణ, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి మోత్కూరి ధర్మారావు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డితో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ జూలై 4 అనగా నేడు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరుగనున్న ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభను విజయవంతం





చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ మండల అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళన బహిరంగ సభలో పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. దేశంలోనే తొలిసారిగా గ్రామస్థాయి కాంగ్రెస్ అధ్యక్షులతో ఏఐసిసి అధ్యక్షుడు నేరుగా సమావేశం కానుండడం ఎంతో విశిష్టమైన ఘటన అని అన్నారు. సభకు హాజరయ్యే గ్రామ, మండల, నాయకులు సమన్వయంతో ముందు గానే రావాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఏకు శ్రీవాణి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల, జూలై 03, మేజర్ న్యూస్ సూర్య: ఏకు శ్రీవాణి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామం శివారులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల వసతి గృహంను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. గత మూడు రోజుల క్రితం బాలికల వసతి గృహంలో ఉరివేసుకొని బలవన్మరణం చెందిన ఏకు శ్రీవాణి మృతి గల కారణాలను పాఠశాల ఉపాధ్యాయులను నుండి అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ అనుకోని సంఘటన జరగడం






బాధాకరమని, పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి లోపాలని గుర్తించి ఇందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ, ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం శ్రీవాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి



**నాణ్యమైన విద్యా బోధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలి**

**విద్యార్థుల నమోదు శాతం పెంచాలి**

**అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారాన్ని అందించాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**కొత్తపెల్లిలో పాఠశాల అంగన్వాడి కేంద్రం ఆకస్మిక తనిఖి**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 03 మేజర్ న్యూస్: ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. బుధవారం భూపాలపల్లి మండలంలోని ఎస్.ఎం. కొత్తపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి పాఠాలు చదివించారు. విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి పెరిగేలా, అభ్యసన సామర్థ్యాలు మెరుగయ్యేలా ఉపాధ్యాయులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందు కోసం అదనపు సమయం కేటాయించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తక్కువగా ఉండటాన్ని గమనించిన కలెక్టర్ పిల్లలను చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. 5వ తరగతిలో నలుగురు విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరిన సందర్భంగా ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో వ్యత్యాసం ఏంటని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో మంచిగా విద్యాబ్యాసం జరుగుతుందని, ఉపాధ్యాయులు అర్థమయ్యేలా పాఠాలు భోదిస్తున్నారని తెలుపగా విద్యార్థులను అభినందించారు. పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పూర్తి సంఖ్యలో పుస్తకాలు అందేలా చూడాలని సూచించారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. అంగన్ వాడి కేంద్రంలో చిన్నారుల నమోదు సంఖ్య, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అంగన్ వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్యం, మాతృ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అంగన్వాడి కార్యకర్తలు నిరంతరం పర్యవే క్షణ చేస్తూ ఆరోగ్య సమ సమాజానికి కృషి చేయాలని సూచించారు. అంగన్ వాడి నుండే బాల్యం బలోపేతం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఎంపిడిఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





# ఖర్గే సభకు కాంగ్రెస్ కార్యకర్తలు కదం తొక్కాలి

**టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ**

**రాజేందర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపు**

తొర్రూర్ జూలై 3 మేజర్ న్యూస్ (సూర్య) : కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షులుఖర్గే సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కదం తొక్కాలని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సభ విజయవంతానికి పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ జూలై 4న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరగబోయే జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. జాతీయ నాయకుడు ఖర్గే సభ మన రాష్ట్రానికి, పార్టీ భవిష్యత్తుకు ఎంతో కీలకమైంది అన్నారు. ఇది కేవలం ఒక సభ మాత్రమే కాదు, ఇది ప్రజలతో మమేకమయ్యే మహా సమ్మేళనం అని తెలిపారు. ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు





హైదరాబాద్కు చేరుకొని సభ విజయవంతం చేయాలని పేర్కొన్నారు. దుద్దిల్ల శ్రీను బాబు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతానికి ఇది ఒక ట్రైలర్ లాంటి సభ అన్నారు. ఖర్గే నాయకత్వం, రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రాష్ట్రంలో రాజకీయ వాతావరణాన్ని కాంగ్రెస్ మళ్లీ కదిలించిందన్నారు. అందుకు ప్రతి కార్యకర్త తనవంతు కృషి చేయాలి ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబాలకు ఏ.బి.కె.ఆర్ ఆర్ధిక సహాయం

గీసుగొండ జూలై 3 మేజర్ న్యూస్ (సూర్య)విశ్వనాధపురం గ్రామంలోని బాగాది ఉప్పలయ్య,గీసుకొండ గ్రామానికి చెందిన పోగాకు ఎల్లమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించారు.ఈ సందర్భంగా ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి రూ.10వేలు పంపగా మృతుల కుటుంబాలకు రూ.5వేల చొప్పున అందచేశారు.అలాగే గీసుగొండ కు చెందిన మేకల మరియ కు ఆరోగ్య ఖర్చులకు రూ.5వేలు పంపించారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరగోని రాజ్ కుమార్,రడం భరత్ బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందచేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు దౌడు బాబు ,కోల కుమార స్వామీ,స్థానికులు మేకల యాకుబ్,పొగాకు భిక్షపతి,పొగాకు కిష్టయ్య,కేలోత్ సరోజ స్వామీచౌహాన్ బాధవత్ పంతులు, రవీందర్,వంకుడోతూ తిరుపతి, గుగులోత్ రాజు,దునికి కొమురయ్య, రమేష్,కుచన కృష్ణ,సురేందర్,భోగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడమే

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

### ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో నిరుపేదల కలల సాకారం చేస్తున్నాం

### లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వెంటనే చేపట్టాలి

### అధికారులు లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణాలలో పూర్తి సహకారం అందించాలి

### భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

జనగామ సూర్య ప్రతినిధి, జూలై 03, మేజర్ న్యూస్ సూర్య: నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సాయి రామ్ ఫంక్షన్ హాల్ ల్లో ఆర్డీఓ ఆధ్వర్యంలో నిర్వహించిన జనగామ నియోజక వర్గస్థాయి సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పంపిణీ చేశారు.నియోజకవర్గంలోని జనగామ మున్సిపాలిటీ, జనగామ, బచ్చన్నపేట, నర్మెట్ట, తరిగొప్పుల మండలాలలో అర్హులైన 816 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ





ఇండ్లను నిర్మించి ఇవ్వడమే ధ్యేయంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో నిరుపేదల కలల సాకారం చేస్తున్నామన్నారు.జిల్లాలోని అన్ని గ్రామాలలో భూ భారతి సదస్సులు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించి సమస్యలు పరిష్కారం చేస్తున్నామన్నారు.కొత్త రేషన్ కార్డు ల పంపిణీకి శ్రీకారం చుట్టబోతున్నామని, సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టి నిరుపేదలను ఆదుకున్నామన్నారు. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, 500 రూ.లకే వంట గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం వంటి ప్రభుత్వ పధకాలను నిరంతరంగా కొనసాగిస్తున్నా మని తెలిపారు. వ్యవసాయం పండుగలా చేపట్టేందుకు రైతన్నకు పెద్ద పీట వేసినట్లు పేర్కొన్నారు.రైతులు పండించిన ధాన్యం కు మద్దతు ధర కల్పించి కొనుగోలు చేశామన్నారు. నిరుపేదలు ధనికులు లాగా సన్నబియ్యం తో కడుపునిండా భోజనం చేయాలని, సన్నాలు పండించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. సన్నాలు పండించే రైతులను ప్రోత్సహించేందుకు 500 రూ.లు బోనస్ గా ఇచ్చామన్నారు. రైతులకు రుణమాఫీ తో పాటు రైతు భరోసా పథకం అమలు చేశామని తెలిపారు.లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకుంటే అధికారులు, ప్రజాప్రతినిధులు తో స్వయంగా ఇంటికి వచ్చి ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్.టి.ఐ. సభ్యులు అభి గౌడ్, ఆర్డీఓ గోపిరామ్, హౌసింగ్ పీడి మాతృ నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జనగామ నియోజకవర్గ స్థాయి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులు పాల్గొన్నారు.



## చికిత్స నిమిత్తం 2 లక్షల ఎల్ ఓసి అందజేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్, జులై03,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం సముద్రాల గ్రామానికి చెందిన బాస్కుల జితేందర్ కూతురు బాస్కుల విన్నిప్రియ అనారోగ్యం కారణంగా నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స కోసం స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే 2,00,000/- లక్షల రూపాయల ఎల్ఓసి ని గురువారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకో లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ ఎఫ్ నిధులలో బాగంగా ఎల్ఓసిని అందజేయడం జరుగుతుందన్నారు.తాను ఎల్లప్పుడూనియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజలు తనను సంప్రదించి సమస్యను తనదృష్టి కి తీసువస్తే దానిని తీర్చడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఇనుగాల వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

## రేషన్ కార్డ్ ల వెరిఫికేషన్ ప్రక్రియ ను పకడ్బందీగా నిర్వహించండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### రేషన్ కార్డు వెరిఫికేషన్ అధికారులతో సమావేశం

వరంగల్ టౌన్, జూలై03, మేజర్ న్యూస్ సూర్య: రేషన్ కార్డ్ ల వెరిఫికేషన్ ప్రక్రియ ను పకడ్బందీగా నిర్వహించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్లో రేషన్ కార్డ్ వెరిఫికేషన్ అధికారులు, ఆర్ ఐ లు, ఆర్ ఓ లతో రేషన్ కార్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పురోగతిని కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బల్దియా పరిధి లో వరంగల్ జిల్లా కు సంబంధించి కొత్త రేషన్ కార్డుల కోసం 12,200 దరఖాస్తులు, హనుమకొండ జిల్లా కు సంబంధించి 16,700 కొత్త రేషన్ కార్డు ల కోసం






దరఖాస్తులు రావడం జరిగిందని, వరంగల్ జిల్లా పరిధిలో ఇప్పటికే 50 శాతం వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి అయిందని, మిగతా దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియను ఈనెల 10 లోగా పూర్తి చేయాలని తెలిపారు. ఇందుకోసం వెరిఫికేషన్ అధికారులు ఉదయం నుండి క్షేత్రస్థాయిలో పని చేయాలని వీటితో సమాంతరంగా ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్ ఇవ్వడం తో పాటు రెగ్యులర్ విధులను కూడా నిర్వహించాలని అన్నారు. ఆర్ ఓ లు, ఆర్ ఐ లు నిరంతరం ఇట్టి ప్రక్రియను పర్యవేక్షించాలని ఏవైనా సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైతే సాంకేతిక సిబ్బంది సహకారంతో సమస్యలను పరిష్కరించా లన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి కిష్టయ్య,డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి ఆర్ ఓ లు యూసుఫొద్దీన్ ,షహజాది బేగం ,టి ఎం సి రమేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్ లు తదితరులు పాల్గొన్నారు

# జగ్గయ్యపేట ప్రభుత్వ పాఠశాలలో

# నూతనంగా 35 మంది విద్యార్థులు ప్రవేశం

### ఉపాధ్యాయుల కృషి ఫలితమే అని హెచ్ఎం ఒంటేరు చంద్రశేఖర్ ప్రశంసలు



కొత్తపల్లిగోరి (రేగొండ), జులై 03, మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయుల బృందం చేపట్టిన బడిబాట కార్యక్రమం విజయ వంతం కావడంతో జగ్గయ్యపేట ప్రభుత్వ పాఠశాలలో 35 మంది విద్యార్థులు నూతనంగా ప్రవేశం పొందారని హెచ్ఎం ఒంటేరు చంద్రశేఖర్ వారి కృషిని ప్రశంసించారు. వివరాల్లోకి వెళితే.. గోరి కొత్తపల్లి మండలం జగ్గయ్యపేట గ్రామంలో బడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రభుత్వము ఇస్తున్న సదుపాయాలను,నాణ్యమైన విద్య వంటి అంశాలను ప్రజల మధ్యకు సమర్థవంతంగా తీసుకొని అవగాహన కల్పించడం వలన 35 విద్యార్థులు చేరారని హెచ్ఎం చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల కృషి ఫలితంగా గత సంవత్సరములో పదవ తరగతిలో 100% ఫలితాలు సాధించడం జరిగినదని, ఈ విధమైన కృషి ఫలితంగా పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థులు ప్రవేశం పొందడం జరిగిందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అనుభవం కలిగిన, సమర్థులైన ఉపాధ్యాయులచే ఉత్తమమైన విద్య ప్రమాణాలతో నాణ్యమైన బోధన అందిస్తున్నామని గ్రామ ప్రజలకు విశ్వాసము కలిగినందున ప్రైవేటు పాఠశాలల నుండే గాక గ్రామ దూర ప్రాంతాలలో చదువుతున్న గురుకుల విద్యార్థుల సైతం జగ్గయ్యపేట ప్రభుత్వ పాఠశాలకు రావడం జరిగిందని ఆయన అన్నారు. చేరిన విద్యార్థుల్లో ఆరవ తరగతిలో 16మంది, ఏడవ తరగతిలో 9 మంది, ఎనిమదవ తరగతిలో 7మంది, తొమ్మిదో తరగతిలో ఒకరు, పదవ తరగతిలో ఇద్దరు విద్యార్థులు ఈ సంవత్సరం ప్రవేశం పొందడం సంతృప్తినిచ్చిందన్నారు. వీరి చేరికలో ఉపాధ్యాయుల కృషి కూడా ఎంతో ఉందని ప్రధానోపాధ్యాయులు ఒంటేరు చంద్రశేఖర్ వారిని కొనియాడారు. విద్యార్థుల తల్లిదండ్రుల విశ్వాసం కోల్పోకుండా విద్యార్థుల యొక్క సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు అందరూ కృషిచేసి విద్యార్థుల భవిష్యత్తుపై పాటుపడతారని, అధిక శ్రద్ధ తీసుకుంటారని ప్రతిరోజు సాయంత్రం అదనంగా ఒక గంట విద్యార్థుల బోధనలకు కేటాయించడం జరుగుతుందని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థుల క్రమశిక్షణకై బూట్లు, పిటీ డ్రెస్, ఐడి కార్డ్స్, బెల్ట్ టైం తమ పాఠశాల నుంచే అందజేస్తున్నామని చంద్రశేఖర్ తెలిపారు.



### మృతి చెందిన పాతూరి బిక్షం రెడ్డి, అక్కిరెడ్డి అంతమ్మ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ మంత్రి రెడ్యానాయక్

నర్సింహులపేట జూలై 3 సూర్య మేజర్ న్యూస్: గురువారం మండలంలోని పడమటిగూడెం గ్రామనికి చెందిన పాతూరి బిక్షం రెడ్డి, అక్కిరెడ్డి అంతమ్మ ఇటీవల కాలంలో మరణించడంతో వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అనంతరం కాలేయ వ్యాధిగ్రస్తుడు ఎస్.కె బాబును పరామర్శించి యోగక్షణామాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్,పాతూరి రమేష్ రెడ్డి,చిమ్ముల వెంకట్ రెడ్డి,మంచాల శ్రీశైలం,జొన్నలగడ్డ వెంకన్న,పాతూరి మధు రెడ్డి,దారం వేదయ్య,కుంభాల లింగయ్య,పాతూరి వెంకట్ రెడ్డి,అల్వాల యాకన్న, చిదిమిళ్ళ ఆనంద్,చిదిమెళ్ళ యుగంధర్,భూక్య వీరు నాయక్, బద్రు నాయక్ తదితరులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న

# కాంగ్రెస్ పార్టీ సీతక్క అనుచరులు

### ములుగు నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి బడే నాగజ్యోతి



ఏటూరునాగారం. జులై 3గురువారం మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇండ్లుఎంపికలో అన్యాయాన్ని ప్రశ్నిస్తూ నిజమైన అర్హులైన పేదలకు ఇండ్లు ఇవ్వాలని సోషల్ మీడియాలో ప్రశ్నించిన సోదరుడు ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన చుక్కా రమేష్ ని కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులకు సమాచారం అందించి వారి ద్వారా అతనిని బెదిరించి సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న తర్వాత తదుపరి మా నాయకుడు వచ్చాక నీ సంగతి చెప్తామని బెదిరించడంతో మనస్థాపానికి భయానికి గురి అయిన చుక్కా రమేష్ గురువారం ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా ఇన్చార్జి బడే నాగజ్యోతి చల్వాయి గ్రామానికి చెందిన మృతుని కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్తున్న కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్తున ఏటూరు నాగారం లో పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయడం జరిగింది అరెస్టును ఖండిస్తూ నాగజ్యోతి మాట్లాడుతూ ఇది ముమ్మాటికి ప్రభుత్వం చేసిన హత్య అర్హులకు పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ప్రశ్నిస్తున్న ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ నాయకులు భౌతిక దాడులు చేయడం ఆత్మహత్య చేసుకునే విధంగా మానసికంగా భయభ్రాంతులకు గురిచేయడం ములుగులో ములుగు జిల్లాలు పరిపాటిగా మారిందని అన్నారు.ఇప్పటికైనా ప్రశ్నిస్తున్న వారిపై ఇలా భౌతికదాడులు వారిని బెదిరించి మానసికంగా ఇబ్బంది పెట్టి చంపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులపై జిల్లా ఎస్పీ గారు జిల్లా కలెక్టర్ కటినమైన చర్యలు తీసుకోవాలని దీనికి పూర్తి బాధ్యత గౌరవ జిల్లా మంత్రి సీతక్క బాధ్యత వహిస్తూ పార్టీ నాయకులను పార్టీ నుండి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ప్రధాన ప్రతిపక్షంగా ఎవరైతే ప్రాణాలను కోల్పోయిన దాడులకు గురి అవుతున్న వారికి అండగా బిఆర్ఎస్ అండగా ఉంటుందని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను దయచేసి యువకులు మరియు ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వాళ్లు చేసిన అన్యాలను ప్రశ్నించండి కానీ ఇలా ఆత్మహత్యలకు పాల్పడవద్దని ఏదైనా ఉంటే బ్రతికి ఉండి సాధించుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని ఆ కుటుంబానికి తీరని లోటు దయచేసి జిల్లా కలెక్టర్ గారు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు పోలీస్ శాఖ వారు రమేష్ యొక్క కాల్ డాటా ను మరియు వాట్సాప్ చాటింగ్ అలాగే సాయంత్రం పూట వచ్చిన వారిని గుర్తించి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి నిందితులు ఎంతటి వారైనా ఏ స్థాయిలో ఉన్న శిక్షించాలని అలాగే వాళ్ళ వెనక ఉండి నడిపిస్తున్న నాయకులపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు మరణించిన బాధిత కుటుంబానికి పక్క ఇల్లు, తో పాటుగా 25 లక్షల రూపాయలు నష్టపరిహారం అందించాలని మంత్రి ధనసరి అనసూయ ని మంత్రి పదవి నుండి తొలగించాలని బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, మండల పార్టీ అధ్యక్షులు, గడదాసు సునీల్ కుమార్ గారు, తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, ఎండి ఖాజా పాషా, దన్నపునేని కిరణ్, సప్పిడి రామ్ నరసయ్య, గండేపల్లి నర్సయ్య, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, తురం పద్మ, వావిలాల ముత్తయ్య, దేపాక శ్రీరామ్, మెరుగు వెంకటేశ్వర్లు, బాసాని శేఖర్, పర్వతాల ఎల్లయ్య, వావిలాల రామ్ నర్సయ్య, తాళ్ల పెల్లి మోహన్, బట్టు రమేష్, నూతి రమేష్, వావిలాల కిషోర్, చందా లక్ష్మీనారాయణ, ఈసం స్వరూప, తదితరులు పాల్గొన్నారు



# గిరిజన గ్రామాలకు బస్సులు నడపాలి

## భద్రాచలం- వెంకటాపురం ప్రధాన రహదారిపై సిపిఐ ఎం ఆధ్వర్యంలో రాస్తారోకో

వెంకటాపురంనూగూరు జూన్ 3 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో బస్సులు సరిగా నడవక ఉద్యోగస్తులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఏదిరా వరకు బస్సు సౌకర్యం కల్పించాలని భద్రాచలం- వెంకటాపురం ప్రధాన రహదారిపై కంకల వాగు వద్ద సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ.. ఏదిర వద్ద రాళ్ళవాగు పై నిర్మించిన వంతెన గడ్డర్ కుంగిపోయి నెలలు గడుస్తున్న వంతెన పనులు పూర్తి చేయకపోవడంతో గిరిజన గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బ్రిడ్జి నిర్మాణం పరమతులు చేపట్టకుండా బ్రిడ్జి పక్క నుండి అధికారులు తాత్కాలిక ఆ రహదారి ఏర్పాటు చేశారు. రహదారి చిన్నపాటి వర్షానికి భద్రాద్రి జిల్లా చర్ల మండలం నుంచి వస్తున్న ఇసుక లారీల కారణంగా బురదమయం అవుతుంది. దాంతో భద్రాచలం డిపో నుంచి వెంకటాపురం వాజేడు మండలాలకు నడుస్తున్న ఆర్టీసీ బస్సులను అధికారులు నిలిపివేస్తున్నారన్నారు. దాని కారణంగా ఎదుర నుంచి వాజేడు జూనియర్ కాలేజీకి వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా వెంకటాపురం మండలం నుంచి ఎదిర






వరకు ప్రతిరోజు గిరిజన గ్రామాల్లో విధులకు వెళ్లే ఉపాధ్యాయులు, ఉద్యోగస్తులు బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గంటకు పైగా రాస్తారోకో నిర్వహించడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. సంఘటన ప్రాంతానికి చేరుకున్న ఎస్సై తిరుపతి రావు వారికి నచ్చజెప్పి ప్రయత్నం చేశారు. డిపో మేనేజర్ తో ఫోన్లో మాట్లాడిన ఎస్సై వరంగల్ డిపో నుంచి వెంకటాపురం వస్తున్న బస్సులు నైన ఏదిర వరకు పొడిగిం చేల చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్ కు వివరించారు. స్పందించిన డిపో మేనేజర్ రెండు రోజుల్లో బస్సులను నడిపేలా చర్యలు తీసుకుంటామని హామీని ఇచ్చారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కట్ల నరసింహాచారి, చిట్టెం ఆదినారాయణ, కోకిల మాణిక్యం, బంటు పోషాలు , బోగట సాంబి డర్రా ఆనంద్ మేస్త్రి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.






## మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం కరపత్రం ఆవిష్కరించిన కుంజ సూర్య

ఏటూరునాగారం జులై 3 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం మండలంలోని సాయిబాబా దేవాలయంలో సత్య సాయి శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా సాయిబాబా దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఏకాదశి పర్వదినము జులై ఆరవ తేదీ ఆదివారం ఉదయము 9 గంటల నుంచి రెండు గంటల వరకు జరిగే మాహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం కార్యక్రమం సంబంధించిన కరపత్రము గురువారం రోజున కుట్టు మిషన్ శిక్షణ ముగింపు సందర్భంగా విచ్చేసిన కాంగ్రెస్ నాయకులు కుంజ సూర్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా సాయిబాబా దేవాలయంలో ఆదివారం జరిగేటువంటి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం వేదమంత్రోచ్చారణతో అభిషేక కార్యక్రమం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఈర్సవడ్ల వెంకన్న, ఎర్రబెల్లి మనోజ్,చిటమట రఘు, వసంత శ్రీనివాస్, వెలగందుల మాధవ్, చిందుకూరి వెంకట్రావు, ముక్కెర బిక్షపతి, వావిలాల చిన్న ఎల్లయ్య, ముక్కర లాలయ్య , వావిలాల నర్సింగరావు, నూతి గణేష్, బండారి లక్కీ, గద్దె నవీన్, అర్చకులు ఎల్లాప్రగడ రాధాకృష్ణ శర్మ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు చిన్న చిన్న పరిశ్రమలతో పారిశ్రామిక వేత్తలు గా ఎదగాలి

## గ్రామ స్వరాజ్య సంస్థ సహకారంతో సాయిబాబా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టు శిక్షణ కేంద్రం కార్యక్రమానికి హాజరైన యువజన రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి కుంజా సూర్య



ఏటూరునాగారం. జులై 3.మేజర్ న్యూస్ సూర్య: మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క సూచనలమేరకు ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రం లోని సాయి బాబా ఆలయం లో పెండ్యాల ప్రభాకర్ ఆహ్వానం మేరకు గురువారం రోజున గ్రామ స్వరాజ్య సమస్త వారి సహకారంతో సాయిబాబా దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టు శిక్షణ కేంద్రం ముగింపు కార్యక్రమానికి హాజరైన యువజన రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి కుంజా సూర్య మాట్లాడుతూమహిళల అభివృద్ధి కోసం మరిన్ని స్వచంద సంస్థలు ముందుకు వచ్చే విధంగా చూస్తానని మహిళలు స్వయంగా సంపాదించుకొని ఆర్థికంగా ఎదగాలి మహిళలు చిన్న చిన్న పరిశ్రమలతో పారిశ్రామిక వేత్తలు గా ఎదగాలి అని ప్రభుత్వం కూడా



స్వయం సంఘాల ద్వారా మహిళా అభివృద్ధి కోసం పని చేస్తుందని



ప్రభుత్వం ద్వారా కూడా మరిన్ని ఫలాలు మహిళలకు అందేలా కృషి చేస్తా.అన్నారు.ఈ క్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,మండల అధ్యక్షులు చిటమట రఘు, ఆర్టిఏ డైరెక్టర్ వసంత శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య,జిల్లా నాయకులు లాలయ్య, ఎర్రబెల్లి మనోజ్ బాబు, వావిలాల నర్సింగరావు,ములుగు మం డల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భరత్ ,జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్,నేపాల్ రావు,మండల ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చేల వినయ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మధు బాబు,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గద్దల నవీన్,కుక్కల నాగరాజు,టౌన్ యూత్ అధ్యక్షులు బండారి లక్కీ,బండి మధు,పెద్ది రాజ్ కుమార్,కార్ల తరుణ్,అలీ,గణేష్, ఉమ్మగాని రమేష్, చోటు,సందీప్ ,తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ రద్దుకు ఆర్ఎస్ఎస్ బీజేపీ కుట్రలు

### బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులపై పెరిగిన దాడులు

### జులై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు

### కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు

### కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు




ఏటూరునాగారం. జులై 3.మేజర్ న్యూస్ సూర్య: భారత రాజ్యాంగంలో సోషలిజం సెక్యులరిజం పదాలను తొలగించాలని ఆర్ఎస్ఎస్ నేత దత్తాత్రేయవసలే వ్యాఖ్యానించడం దేశ ప్రజలందరినీ అవమానించినట్లేనని రాజ్యాంగం రద్దుకు ఆర్ఎస్ఎస్ బిజెపి కుట్రలు చేస్తున్నాయని నేటితరం ఐక్యంగా బిజెపి విధానాలను ప్రతిఘటించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. గురువారం ఏటూరు నాగారం ఎస్ఎల్ఎన్ గార్డెన్ లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ములుగు జిల్లా స్థాయి విస్తృత సమావేశం అంబాల మురళి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాలలో దళితులపై క్రూర దౌర్జన్యాలు, దాడులు పెరిగిపోతున్నాయని ఈ అమానవీయ సంఘటనలతో దేశం సిగ్గుతో తలదించుకుంటుందన్నారు ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాలో ఇద్దరు దళిత యువకులు ఆవు దూడలను తీసుకెళ్తుండగా గోరక్షక దళాల ముసుగులో ఆర్ఎస్ఎస్ మతోన్మాద గుండాలు అమానవీయ చర్యలకు ఒడిగట్టారని అన్నారు. అరగుండు కొట్టించి బలవంతంగా మురుగునీటిలో ముంచి మోకాళ్లపై ఊరిలో నడిపించడం గడ్డి తినిపించడం వంటి చిత్రహింసల పాలు చేశారని చెప్పారు. గోరక్షక దళాలు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నాయని చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటున్నాయని,గోరక్షక దళాలను తక్షణమే నిషేధించాలన్నారు ఆ దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గోరక్షక దళాలు ఆర్ఎస్ఎస్ ప్రోత్బలంతోనే ఇలాంటి ఘాతుకాలకు పాల్పడుతున్నారని అన్నారు. 78 ఏళ్ల స్వాతంత్రం తర్వాత మధ్యయుగాల కాలంనాటి శిక్షలను ఇంకా ఈ దేశం భరించాలా? అని ప్రశ్నించారు. ప్రజలు ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో అట్టడుగు వర్గాల పై జరుగుతున్న ఈ అమానవీయ సంఘటనలను అందరూ ఐక్యంగా ఖండించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కీమ్ క్రింద 19 వేల మంది దళిత విద్యార్థులకు 154 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని రైతాంగ పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని. వ్యవసాయ కూలీల కు రెండు వందల రోజుల పని దినాలు కల్పిస్తూ రోజుకు 600 రూపాయల కూలి ఇవ్వాలని డిమాండ్ తో పాటు రాజ్యాంగ రక్షణ రిజర్వేషన్ల పరిరక్షణ ప్రభుత్వ సంస్థల పరిరక్షణ కోసం జూలై 9న దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెలు సామాజిక శక్తులు సమైక్యంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ. సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, జిల్లా అధ్యక్షులు ఎం డి దావుద్,కెవిపిఎస్ జిల్లా నాయకులు అంబాల మురళి, రత్నం ప్రవీణ్,గుగ్గిళ్ల దేవయ్య, వ్యాసం రమేష్, దేవేందర్, మాణిక్యం,నరేష్,యశోద, పసుల కోటయ్య, పెన్నమల్లప్రసాద్, సమ్మయ్య, గోగుమల్లయ్య, యనమల ప్రవీణ్,ప్రదీప్,బొడ్డు మహేష్ తదితరులు పాల్గొన్నారు






# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య

### ప్రజా సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

### ప్రజా సంఘాల ఆధ్వర్యంలో

### సార్వత్రిక నమ్మెను జయప్రదం చేయాలి విజ్ఞప్తి

జఫర్ గడ్, జూలై 3 మేజర్ న్యూస్ సూర్య: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 9న జాతీయ కార్మిక సంఘాలు, 500 కు పైగా రైతు సంఘాలు, వ్యవసాయ కూలీలు సంఘాలు, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో సోమయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యే అని విమర్శించారు.




కేంద్ర బిజెపి ప్రభుత్వం దొడ్డిదారిన తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకించి ప్రభుత్వాన్ని కట్టుబడి చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒంటెద్దు పోకడలతో ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలాయని అన్నారు. ప్రజా పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. అడవులను ఖనిజ సంపద పేరుతో ఆదివాసి లనుఅడవుల నుండి వెళ్ళగొడుతున్న మోడీ ప్రభుత్వ విధానాలను ప్రజలకు తీసుకువెళ్లి ఎండగట్టాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం పరిచే ప్రజా పోరాటాలు కుదురుతం చేయాలని తెలిపారు. అన్ని రంగాల సంఘాలు ప్రజా సంఘాల ప్రజలు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నక్క యాకయ్య, నల్ల తీగల శ్రీను, కాట సుధాకర్, సముద్రాల దుర్గయ్య, తోట నర్సింగం, సముద్రాల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ పది,ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

గణపురం జూలై 03 మేజర్ న్యూస్ సూర్య: ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా అందిస్తున్న పదవ తరగతి,ఇంటర్ మీడియట్ కోర్సుల్లో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలు పొందెందుకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈనెల 12వ తేదీ వరకు అవకాశం ఉందని మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పసునూటి రవి తెలిపారు. ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పొందిన అర్హత పత్రాలు మిగతా అన్ని బోర్డులు అందిస్తున్న అర్హత పత్రాలకు సమానమని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు పూర్తి వివరాలకు 9949568522 సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## చాగల్లు గ్రామాభివృద్ధికి నాలుగు కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

### గ్రామ వార్డులను పరిశీలించిన కమిషనర్ రాధా కృష్ణ



స్టేషన్ ఘనపూర్, జులై03,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లు గ్రామ అభివృద్ధి కొరకు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాష్ట్ర ప్రభుత్వంచే నాలుగు కోట్ల నిధులు మంజూరు చేయించడం జరిగింది.అందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ బండ్ల రాధాకృష్ణ గురువారం ఆ గ్రామంలోని నాలుగు వార్డుల ను పరిశీలించారు. గ్రామంలో నేషనల్ రోడ్డు నుంచి మంచినీళ్ల బావి వరకు 30 ఫీట్ల విస్తరణతో డ్రైనేజీ కాలువలతో సీసీ రోడ్డు వేయడం.అదేవిధంగా నాలుగు వార్డులో అతర్గత సీసీ రోడ్లు,డ్రైనేజీ కాలువల నిర్మాణంతోపాటు వీధి దీపాలు ఏర్పాటు వంటి పలు అభివృద్ధి పనుల నిమిత్తం వార్డులను



పరిశీలించారు.అనంతరం రైతువేదికలో జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పోగుల సారంగపాణి, వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ మాదిరెడ్డి రాఘవరెడ్డి ఆధ్వర్యంలో కమిషనర్ ను శాలువాతో సన్మానించారు. తమ గ్రామాభివృద్ధికి నాలుగు కోట్ల నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి గ్రామస్తులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా శివునిపల్లి గ్రామంలోని పలు వార్డులను మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ వంశీ కృష్ణ, జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాస్,సందీప్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నీల రాములు, చేపూరి కుమార్,మాజీ ఎంపీటీసీ గుర్రం రాజు,గుర్రం ఫాతి కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కనకం రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరి వెంకట్ రెడ్డి,బూర్ల శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపూరి వినోద్, ఎండి అంజద్ పాషా,పోశాల కృష్ణ, ఆకుల నర్సయ్య, ఐలపాక శ్రీనివాస్, భాస్కుల సామెల్,సొదరపల్లి సంపత్ రాజ్,చేపూరి ప్రభాకర్, భాస్కుల విక్రమ్,గాలి కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పొన్న రాజేష్, సోషల్ మీడియా ఇంచార్జి బాస్కుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే కరువు

### మళ్ళీ ఆనాటి రోజులు తెచ్చిన రేవంత్ రెడ్డి

### ఎరువుల కోసం లైన్లో చెప్పులు, చెట్టు కొమ్మలు

### పోలీస్ పహారాలో ఎరువుల పంపిణీ

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల, జూలై 03, మేజర్ న్యూస్ సూర్య: దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో దండగైన వ్యవసాయం పదేళ్ల కేసీఆర్ పాలనలో పండుగైందని మళ్ళీ ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో దండగైందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు అన్నారు.రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలపై ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ తొలి ముఖ్యమంతి కేసీఆర్ పాలన కొనసాగించారని తెలిపారు. దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదిన్నర కాలం నుండి రైతుల నడ్డివిరిచేలా పరిపాలన సాగిస్తున్నదని విమర్శించారు. రైతు భరోసా రెండు సార్లు ఎగ్గొట్టి, రైతుభీమా పక్కనపెట్టి, రుణమాఫీ తుంగలోతొక్కి, క్వింటాలుకు రూ.500 బోనస్ కు సున్నంపెట్టి, కళ్లాల్లో ధాన్యం కొనకుండా కనీళ్ళు పెట్టించి నేడు రైతులను సంబరాలు చేసుకోమంటారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు కావాల్సినంత స్టాక్ అందుబాటులో ఉండేవి. మట్టిని నమ్ముకున్న రైతు కుటుంబాలకు రైతు ఎలా మృతి చెందిన రూ.5 లక్షల రైతుభీమాతో ధీమా ఇచ్చి ,వంద శాతం పంటల కొనుగోళ్లతో వ్యవసాయానికి బరోసానిచ్చారు. నాణ్యమైన 24 గంటల విద్యుత్ సరఫర అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కానీ నేడు రేవంత్ రెడ్డి పాలనలో ఎరువులకు రైతులు పడిగాపులు కాస్తూ లైన్లో చెప్పులు, చెట్టుకొమ్మలు పెట్టె పరిస్థితి ఉంది. దేశానికే అన్నంపెట్టే రైతన్నలకు పోలీస్ పహారాలో ఎరువులు పంపిణీ చేస్తున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. రైతు అనేవారు వ్యవసాయం చేయాలా, ఎరువుల కోసం లైన్లో పడిగాపులు కాయలా అని ప్రశ్నించారు. సొసైటీల వద్ద ఒక రైతుకు 5 బస్తాల ఎరువులు కంటే ఎక్కువ ఇవ్వవద్దని కిందిస్థాయి అధికారులకు జిల్లా అధికారులు ఆదేశాలిస్తున్నారు. ఒకవేళ రైతులకు 5 బస్తాలకు ఎక్కువ ఇస్తే కేసులపాలై జైలుకు వెళ్తారని బెదిరిస్తున్న పరిస్థితి నేడు రేవంత్ రెడ్డి పాలనలో ఉందన్నారు. ఇప్పటికైనా ఈ అసమర్థ ప్రభుత్వం కళ్లుతెరిచి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే కాంగ్రెస్ మోసాలకు రైతుల చేతుల్లో గుణపాఠం తప్పదన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను ఆపేదెవరు..?

### అధికార పార్టీ నాయకులే ఇసుకాసూరులు

### బిజెపి మండలం అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్



టేకుమట్ల జూలై 03 మేజర్ న్యూస్ సూర్య: టేకుమట్ల మండలంలోని చలివాగు, మానేరు వాగు పరిసర ప్రాంతాల నుండి రాత్రింబవళ్లు తేడా లేకుండా మండలం నుంచి వందలాది ఇసుక ట్రాక్టర్లు తరలిస్తున్నారని, అక్రమ ఇసుక రవాణాను ఆపేది ఎవరని బిజెపి మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్ సంబంధిత అధికారులను ప్రశ్నించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో అధికార పార్టీ నాయకులు ఇసుకాసూరులుగా మారారని, మండల శివారులోని మానేరు వాగులో గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో, దేవాలయాల నిర్మాణాల పేరుతో రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా జెసిబిల సహాయంతో ఇసుకను తోడేస్తున్నారని, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూనే..అధికార పార్టీ నాయకుల ఇసుక మాఫియాకు వత్తాసు పలుకుతున్నాడని బిజెపి టేకుమట్ల మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్ ఆరోపించారు. గురువారం ఆయన గర్మిళ్లపల్లి గ్రామంలో అక్రమంగా ఇసుకను డంప్ చేసిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అధికార పార్టీ నాయకులు ఇసుక మాఫియా ముఠాగా ఏర్పడి యథేచ్ఛగా ఇసుకను మానేరు వాగు నుండి తరలిస్తూ గ్రామంలో ఒకచోట డంప్ చేసి..రాత్రిపూట భూపాలపల్లి,పరకాల, హనంకొండ, వరంగల్, పట్టణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుకను అక్రమంగా పట్టణాలకు తరలిస్తున్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండడం ఏమిటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులకు ఒక రూల్.. సామాన్య ప్రజానీకానికి మరో రూల్ వర్తిస్తుందా.? అని ఆయన నిలదీశారు. సహజ వనరుల దోపిడిని అధికార పార్టీ నాయకులు ప్రోత్సహిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఇసుక డంప్ ను సీజ్ చేసి.. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను డంపు చేసిన అధికార పార్టీ నాయకునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇప్పటికైనా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పందించి ఇసుక అక్రమ రవాణా దందాను అరికట్టకపోతే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని బిజెపి మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య జిల్లా నాయకులు బట్టల మొగిలి మండల ఉపాధ్యక్షుడు సంద ప్రభాకర్ ఆళ్ల మల్లయ్య గర్మిళ్లపల్లి బూత్ అధ్యక్షుడు కానగంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులందరికి ఇస్తాం

జనగామ జిల్లా ప్రతినిధి. జులై 03 (సూర్య):-జనగామ . కేంద్రంలోని సాయి రామ్ ఫంక్షన్ హాల్ ల్లో ఆర్డీఓ ఆధ్వర్యంలో జరిగిన.అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, రాబోయే రోజులలో మిగిత లబ్ధిదారుల కి కూడా ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని జనగామ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ 8 వ వార్డు ఇన్చార్జి కడారి ప్రవీణ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని సాయి రామ్ ఫంక్షన్ హాల్ ల్లో ఆర్డీఓ ఆధ్వర్యంలో జరిగిన. జనగామ నియోజక వర్గస్థాయి సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్ (స్థానిక సంస్థలు), రోహిత్ సింగ్ (రెవెన్యూ), కొమరి ప్రతాప్ రెడ్డి లతో కలిసి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పంపిణీ చేశారు.ఇందిరమ్మ ఇల్లుపొందిన లబ్ధిదారులు జనగామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొమ్మూరు ప్రతాపరెడ్డి, కొమ్మురి ప్రశాంతి లకి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లారెడ్డి పాల్గొన్నారు.

## సంస్కృతిసంప్రదాయాలతోకూడినసీత్ల పండుగను గిరిజనులందరూ ఒకేసారి జరుపుకుదాం

### బీజేవైఎం మండలఅధ్యక్షులు బాదావత్ సురేష్



నెల్లికుదురుజులై 3 మేజర్ న్యూస్(సూర్య) గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలతో కూడిన సిత్ల పండుగనుగిరిజనులందరూ ఒకేసారి జరుపుకోవాలని బిజెపి యువమోర్చా అధ్యక్షులుగిరిజన నాయకులు బాదావత్ సురేష్ అన్నారు.గురువారంమండలకేంద్రంలోవిలేకరులతో సురేష్ మాట్లాడుతూ గిరిజన లో ఎంత పవిత్రంగా జరుపుకునే సీత్ల(దాటుడు)పండుగనుజూలై 8వ తేదీన అందరూ ఒకేసారిజరుపుకొని జాతి ఐక్యతను చాటుదామనిఅన్నారు.ప్రకృతిని ప్రేమిస్తూ గిరిజనులు కట్టుబొట్టు సంప్రదాయాలను ప్రేరేపిస్తూందని,ఈ పండుగ సందర్భంగా పశువులను అలంకరించడంపూర్వీకుల కాలం నుండి ఆనవాయితీగా వస్తుందని,ఏడుగురు అమ్మవార్లనుపశువులు పంటలు సమృద్ధిగా, ప్రజలందరూ పునరుద్ధంగా ఉండాలని జరుపుకునే అతి ముఖ్యమైన పండుగ అని అన్నారు

## విలేకరి మాడ నర్సయ్య ను పరామర్శించిన టిడబ్ల్యూజేఎఫ్ నేతలు



హనుమకొండ, జూలై 03, మేజర్ న్యూస్ సూర్యఇటివల ప్రమాదవశాత్తు గాయపడిన హనుమకొండ టివి-5 విలేఖరి మాడ నర్సయ్యను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) హనుమకొండ జిల్లా అధ్యక్షులు టి.వి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్ గురువారం ఆయన గృహంలో పరామర్శించారు. ఇటీవల హనుమకొండ పట్టణంలో ప్రమాదవశాత్తు గాయపడి గార్డియన్ హాస్పిటల్ లో చికిత్స పొందినట్లు తెలిపారు. వారి చేయి విరగడంతో డాక్టర్లు ఆపరేషన్ చేశారని, ఆయన ప్రస్తుతం హనుమకొండ స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలిపారు. మాడ నర్సయ్య త్వరగా కోలుకోవాలని టిడబ్ల్యూజేఎఫ్ ఆశాభావం వ్యక్తం చేస్తుందని పేర్కొన్నారు.

# దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి వేడుకలను విజయవంతం చేద్దాం






### సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య

దేవరుప్పుల జులై 3 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలోని దొడ్డి కొమురయ్య స్మారక భవన్ లో నిర్వహించనున్న నేటి దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి వేడుకల మహాసభను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం కడవెండి గ్రామంలో అమరవీరుల స్థూపాల వద్ద మహాసభ బ్యానర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీడి ఎల్లయ్య మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం జమీందార్లు, జాగీర్దార్లు , భూస్వాములపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. ఆయన ఆశయ సాధన కొరకు మనందరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చొప్పరి సోమయ్య సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, బిల్లా తిరుపతి రెడ్డి రైతు సంఘం జిల్లా నాయకులు, బెజగం ఎల్లయ్య సీనియర్ నాయకులు భాషిపాక సోమన్న ఎడ్ల సోమనారాయణ రుద్రోజు ఉప్పులయ్య మామిడాల ప్రశాంత్ పెద్ది భాస్కర్ గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గత 5 సంవత్సరాలుగా మూతపడి ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ తెరిపించండి



జనగామ జిల్లా ప్రతినిధి జులై 03(సూర్య):- జనగామ పట్టణంలో మరో ఆఫీస్ వద్దనున్న మూతపడి ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ తెరిపించండి.ఇక్కడి నుండి నర్మెట తరిగొప్పుల హుస్నాబాద్ వెళ్లవలసినటువంటి ప్రయాణికులు గ్రీన్ మార్కెట్ కు ఎమ్మార్వో ఆఫీస్ వద్ద వచ్చే ప్రజలకు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు పబ్లిక్ టాయిలెట్స్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ప్రధాన కూడలియందు త్రాగునీరు ట్యాంకులను ఏర్పాటు చేసి ప్రజలకు దాహార్తి తీర్చాలి ఇక్కడ చిరు వ్యాపారస్తులకి మరియు ప్రజలకు కూడా ఇబ్బందికరంగా ఉంది గౌరవ మున్సిపల్ కమిషనర్ ఈ సమస్యలపై పరిష్కరించవలసిందిగా కోరుతున్నాం ఈ కార్యక్రమంలో ఇల్లందుల ప్రవీణ్ పండుగ నరేష్ విద్యాసాగర్ కృష్ణ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పంట కాలువల మరమ్మత్తులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





### -ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణి.

### -కోరం కనకయ్య.

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, జులై 3.బయ్యారం మండలంలో పెద్ద చెరువు పంట కాలువల మరమ్మతులకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం శంకుస్థాపన చేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు రేఖ ఉప్పలయ్య తండ్రి రేఖ రామచంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు.అనంతరం బయ్యారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి,షాద్ ముబారక్ చెక్కులు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా అమలు చేస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ 21 చెక్కులు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 19,మొత్తం 40 మంది లబ్ధిదారులకు 27 లక్షల 16 వేల 936 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు.అనంతరం బిగ్ టీవీ రిపోర్టర్ పిల్లల నరసింహారావు ను పరామర్శించారు. నిందితులు ఎంతటి వారైనా వదిలి పెట్టొద్దని పోలీస్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు,ఎంపీడీవో విజయ లక్ష్మి,సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్,సీఐ రవికుమార్,ఎస్ఐ తిరుపతి,వేల్పుల శ్రీనివాస్,సీతారాం రెడ్డి,తమ్మిశెట్టి వెంకటపతి,రాసమల్ల నాగేశ్వరరావు,ఏనుగుల రాకేష్,నాగరాజు,చెరుకుపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన ప్రగతికి సంకేతం - సమష్టి కార్యక్రమాలు ప్రోత్సాహకరం







తెలంగాణ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ టి. రాజేంద్ర ప్రసాద్.

జనగామ జిల్లా ప్రతినిధి జూలై 03(సూర్య):- సమాజంలోని వ్యవస్థలకైనా వ్యక్తులకైనా సమయపాలన పాటించడం ప్రగతికి సంకేతం అని లయన్స్ 320 మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ టి. రాజేంద్రప్రసాద్ అన్నారు. జూలై 2, బుధవారం రాత్రి జనగామ జిల్లా లయన్స్ భవన్ లో జరిగిన ఆబాద్, బి-బాయ్స్, కింగ్స్, గ్రేటర్ లయన్స్ క్లబ్బుల సంయుక్త పదవి ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. లయన్స్ క్లబ్ జనగాం ఆబాద్ ప్రస్తుత అధ్యక్షుడు డాక్టర్ పి. నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జనగామ ప్రాంతంలో లయన్స్ క్లబ్ లు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు మల్టిపుల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన రెండవ రోజే జనగామకు రావడం సమిష్టి కార్యక్రమంలో పాల్గొనడం సంతోష దాయకమని ఇలాంటి సమిష్టి కార్యక్రమాల వల్ల సమయం ఆర్థిక వనరుల పొదుపు జరగలదని అంతేకాకుండా కలిసి పనిచేయడం వల్ల ఆ పని తప్పనిసరిగా సక్సెస్ అవుతుందని ఆయన అన్నారు. నూతన నాయకులుగా ప్రమాణస్వీకారం చేసిన టీం నాయకులను ఆయన అభినందించారు. తొలుత ప్రోగ్రాం కమిటీ చైర్మన్ కే. రాజశేఖర్ రెడ్డి ఆహుతులందరికీ స్వాగతం తెలిపారు. ఫస్ట్ వైస్ జిల్లా గవర్నర్ లయన్ సుధాకర్ రెడ్డి క్లబ్ సారథుల విధులు బాధ్యతల గురించి వివరించి వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ అధ్యక్షుడు కే సత్యనారాయణ కార్యదర్శి పి సురేష్, కోశాధికారి ఎస్. ప్రవీణ్, బి బాయ్స్ క్లబ్ అధ్యక్షుడు కన్న శ్రీనివాస్, కార్యదర్శి బూరెడ్డి ప్రమోద్ రెడ్డి, కోశాధికారి మంగ వెంకటేశ్వర్లు, కింగ్స్ క్లబ్ అధ్యక్షుడు డా. రంజిత్ కుమార్, కార్యదర్శి డా. కనకరాజు, కోశాధికారి డా. ఏ. స్వప్న మూర్తి, గ్రేటర్ క్లబ్ అధ్యక్షుడు గూడ రాజాబోస్, కార్యదర్శి గునిగంటి రామకృష్ణ, కోశాధికారి బూడిద శ్రీనివాస్ ల తో పాటు వారి వారి కార్యవర్గ సభ్యులు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథి, ఇన్స్టలేషన్ అధికారిని పూర్వ జిల్లా గవర్నర్ లు డా. డి. లవకుమార్ రెడ్డి, కన్న పరశురాములు సభకు పరిచయం చేసారు. నూతన కార్యవర్గాల నాయకులకు అభినందనలు తెలుపుతూ గ్లోబల్ యాక్షన్ టీం జిల్లా లీడర్స్ డా. వి. శారదా దేవి, రేపూరి రమణా రెడ్డి, కుర్రేముల యాదగిరి, క్రిష్ణ జీవన్ బజాజ్, కానుగంటి సుభాష్, జి. ప్రమోద్ కుమార్ గుప్త, జిల్లా సెక్రటేరియట్ నాయకులు డా. జి. సురేశ్ కుమార్, చంద్రగిరి ప్రసాద్, మార్గం ప్రభాకర్, రీజియన్ చైర్మన్ లు రామిని శ్రీనివాసులు, చంద్రగిరి శ్రీనివాస్, జోన్ చైర్మన్ లు ఫజ్జూరి లక్ష్మీ నర్సయ్య, బుక్క బాలభర్ద్వాజ్, కుతాటి ఉప్పలయ్య, బైరు వెంకటేశ్వర్లు ప్రసంగించారు. కార్యక్రమ వ్యాఖ్యాతగా లయన్ శ్రీభాష్యం రఘు వ్యవహరించగా ప్రారంభంలో అల్లాడి ప్రభాకర్ పతాక వందన ము చదువగా చివరన నాగబండి రవీందర్ వందన సమర్పణ చేసిన ఈ వేడుకలో పూర్వ రీజియన్ చైర్మన్ లు చందుపట్ల రవీందర్ రెడ్డి, సి . ఉపేందర్ రెడ్డి, డా. సి. హెచ్. రాజమౌళి, పెద్ది వెంకట నారాయణ గౌడ్, ఏ. బిక్షపతి, శ్రీరాం శ్రీనివాస్, ఏ. నర్సిరెడ్డి, దోర్నాల వెంకటేశ్వర్లు ఇంకా పూర్వ అధ్యక్షులు ఇ. ప్రభాకర్ రెడ్డి, ఏ. మహేశ్వర్ రావు, డా. జి. సీతారాం, పి. యాదగిరి రెడ్డి, టి. వెంకట మల్లారెడ్డి, లగిశెట్టి శంకర లింగం, కిషోర్, డా. శివశంకర్ రావు, బచ్చు రమేశ్, రామిని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను పరామర్శించిన తరిగొప్పుల బిఆర్ఎస్ నాయకులు



తరిగొప్పుల జులై 3 మేజర్ న్యూస్ సూర్య నియోజకవర్గ అభివృద్ధినీ ఎల్లవేళలా కోరుకునే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అని టిఆర్ఎస్ నాయకులు అన్నారు జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ఇటీవల ప్రమాదానికి గురై కాలు విరగడంతో శాస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న వారిని తరిగొప్పుల మండలంలోని బిఆర్ఎస్ నాయకులు గురువారం రోజున వారిని స్వగృహానికి వెళ్లి పరామర్శించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ నియోజక అభివృద్ధి కోసం పల్లా రాజేశ్వర్ రెడ్డి మనం ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నారని వారు అన్నారు తన కాలు విరిగి విశ్రాంతి సమయంలో కూడా నియోజకవర్గ యోగక్షేమాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వెన్నంటే ఉంటున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి చేరివేరు లింగం మాజీ సర్పంచ్ దామెర ప్రభుదాస్ తాళ్లపల్లి పోషయ్య గౌడ్ మాజీ సర్పంచ్ మహిపాల్ సురేందర్ గౌడ్ చింతల జైపాల్ సుంకర యాదగిరి తదితరులు పాల్గొని పరామర్శించారు.

## బయ్యారం రిపోర్టర్ పై దాడి పిరిపంద చర్య.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జులై 3.బిగ్ టీవీ రిపోర్టర్ గా పనిచేస్తున్న పిల్లల నరసింహారావుపై బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడాన్ని డబ్ల్యూజెఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు నాయిని ఇంద్రారెడ్డి గురువారం తీవ్రంగా ఖండించారు.భౌతిక దాడులకు పాల్పడడం అనేది పిరికిపంద చర్య అని, డబ్ల్యూజెఐ జిల్లా కమిటీ ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తుందని,పిల్లల నరసింహా రావు పై దాడిచేసిన వారు వెంటనే పోలీసులకు బేషరతుగా లొంగిపోవాలని డబ్ల్యూజెఐ హెచ్చరిస్తోంది.ఇలాంటి దాడులకు పాల్పడే వారిపై పోలీసులు వెంటనే స్పందించి నిందితులపై కేసులు నమోదు చేసి కటకటాల్లోకి పంపించాలని పోలీసు వ్యవస్థ ను వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ కోరింది.ఈ సంఘటన పై రాష్ట్ర ఉపాధ్యక్షులు అనిల్ రావు దేశాయ్ న్యాలకొండ ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకొని,ఆ కుటుంబానికి మరింత ధైర్యం నింపాలని,బాధితుడికి ఫోన్ లో పలుకరించి సమస్యను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కపిల్, సుమన్ రెడ్డి,రమేష్, రాష్ట్ర నాయకులు అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

## ముద్దాయి మృతి



దోర్నకల్ జులై03: మేజర్ న్యూస్ (సూర్య)దోర్నకల్ మండలంలో జోగ్యతండా కి చెందిన వాంకుడోతు.ఉషా తన ఇద్దరు పిల్లలకు విషం ఇచ్చి చంపాలని ప్రయత్నించిన కేసులో నిందితురాలిగా ఉండి ఈ రోజు ఆకస్మికంగా మృతి చెందినట్లు సమీప బంధువులు సమాచారం అందించారు.వారు తెలిపిన వివరాల ప్రకారం ఉషా తన పిల్లలకు విషం ఇచ్చిన కేసులో జైలుకు వెళ్ళి ఇటీవలే బెయిల్ పై విడుదలై తన తల్లి గారి ఇంటివద్దే ఉంటుందని తన భర్త కూతురు చనిపోయి జైలుకు వెళ్ళి వచ్చిన తరువాత నుంచి ఆమె మానసికంగా కృంగి పోయిందని ఆమె చావుకు గల కారణం ఇంకా తెలియరాలేదని బంధువులు తెలిపారు

### కళాశాల హాస్టల్లకు సొంత భవనాలు నిర్మించాలి....

### పట్ల మధు..

### వెనుకబడిన తరగతుల శాఖ అధికారి నరసింహ స్వామి కి వినతి పత్రం అందజేత



మహబూబాబాద్ జులై 3 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ,ఎస్సీ కళాశాల హాస్టల్లకు సొంత భవనాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి నరసింహస్వామి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ,బీసీ హాస్టల్లు అద్దె భవనాల్లో కొనసాగుతుండడం వల్ల టాయిలెట్స్,రూములు లేక విద్యార్థులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సీ,బీసీ కళాశాల హాస్టల్లకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సింహాద్రి, మహబూబాబాద్ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు పవన్ ,రాకేష్, నాయకులు మహేష్, వినోద్, ప్రణయ్ పాల్గొన్నారు.

### ఎక్కడ అన్యాయం జరిగిన ప్రశ్నించే గొంతుక రామచంద్రరావు ది

### బిజెపిమండలనాయకులు తోట రమేష్

### బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగారామచంద్ర రావు నియామకం హర్షనీయం.



నెల్లికుదురు జూలై 3మేజర్ న్యూస్(సూర్య) ఎక్కడ అన్యాయం జరిగిన ప్రశ్నించే గొంతుకరామచంద్ర రావుది అనిబిజెపి మండల నాయకులు రమేష్ అన్నారు.గురువారంమండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రబీజేపీ అధ్యక్షుడు నియామకంపై హర్షం వ్యక్తం చేశారు.నల్లగొండ జిల్లాలో జన్మించిన ఆయన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో విద్యార్థి ఉద్యమాలతో మొదలైన ప్రస్థానం అంచలంచలుగా సిద్ధాంతాలకు లోబడి పని చేస్తూ బీజేపీ లో క్రమశిక్షణ కార్యకర్తగా ఉండి రెండుసార్లు ఎమ్మెల్సీగా గెలుపొంది శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకై,వృత్తిరీత్యా న్యాయవాదిగా ఉంటూ ఎక్కడ అన్యాయం జరిగిన ఎదిరించి పోరాడే నైజంతో,ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నక్సలైట్ల బుల్లెట్లకు భయపడని వ్యక్తి రాంచందర్ రావు అటువంటి వ్యక్తి నేడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సాధారణ కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్నికలిగిస్తుందనిఅన్నారు. గ్రామస్థాయిలో కార్యకర్తల కష్టాలు, తెలంగాణ పోరాట ప్రతిమ తెలిసిన వ్యక్తిగా ఆయనకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని రామచంద్ర రావు నాయకత్వంలో బూత్ స్థాయి నుండిపార్టీ బలోపేతంఅవుతుందనిఅన్నారు.కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు బయటికి రెండు వేరైనా అవినీతిలో ఈ రెండు పార్టీలు అన్నదమ్ములే, పార్టీలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నియామకంపై మాట్లాడడం సమంజసంకాదు,రామచందర్ రావు గారు సిద్ధాంతం పరంగా కమిట్మెంట్ కార్యకర్త అని ఎవ్వరికీ ఎక్కడ తలవంచి పనిచేయడం జరగదని తెలంగాణ లో భారతీయ జనతా పార్టీ గెలుపే ఏజండాగా ముందుకు దూసుకుపోతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి







### రాబోయే కాలంలో దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపే గొప్ప నాయకులుగా ఎదగాలి

### స్కూల్ కౌన్సిల్ ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థులచే ప్రమాణ స్వీకార మహోత్సవం

### గురుకులాల విద్యార్థులు రాష్ట్ర చరిత్రలోనే గురుకులాల సత్తా ఏంటో నిరూపించాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న

జనగామ జులై 03 మేజర్ న్యూస్ (సూర్య):స్కూల్ కౌన్సిల్ ఎన్నికలు విద్యార్థులకు నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఎంతో దోహదపడుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న అన్నారు. జనగామ గురుకుల విద్యాలయం (బాలుర) లో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జూన్ 30వ తేదీన విద్యార్థులకు ప్రజాస్వామ్యబద్ధంగా స్కూల్ కౌన్సిల్ ఎన్నికలను నిర్వహించారు. జులై 1వ తేదీన ఫలితాలు ప్రకటించారు. ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థులకు గురువారం ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న పాల్గొన్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థులకు డీఈవో సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించి వారికి బ్యాడ్జీలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డిఇవో భోజన్న మాట్లాడుతూ నేను మీలాగే అసిఫాబాద్ గురుకుల విద్యాలయంలో 1996-98 సంవత్సరంలో ఇంటర్ చదివి ఈరోజు ఈ స్థాయికి వచ్చానని అన్నారు. స్కూల్ కౌన్సిల్ ఎన్నికలలో విజయం సాధించిన విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని రాబోయే కాలంలో దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపే గొప్ప నాయకులుగా ఎదగాలని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. చదువు పట్ల ఆసక్తి పెంచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర చరిత్రలోనే గురుకులాల సత్తా ఏంటో నిరూపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఏ. నరసింహులు జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రవీందర్ పిఈటి కిషన్ అధ్యాపకులు నరసింహులు నరేంద్ర కృష్ణ జైన్ సుభాషిని అధ్యాపక బృందం గురుకుల విద్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు వీరభద్ర స్వామి ఆభరణాల లెక్కింపు

భీమదేవరపల్లి, జూలై 03(మేజర్ న్యూస్ సూర్య):ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆభరణాలను నేడు లెక్కించనున్నట్లు ఆలయ ఈవో కిషన్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత, జ్యూవెలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ అంజనా దేవి, దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ సమక్షంలో ఆభరణాలను లెక్కించనున్నట్లు తెలిపారు. దేవుడి ఆభరణాల లెక్కింపు ప్రక్రియలో ఆలయానికి గతంలో కార్యనిర్వాహణ అధికారులుగా (ఈఓ) పనిచేసిన సులోచన, రజిని కుమారి, వెంకన్న, మారుతి పాల్గొననున్నారు. వారి హయాంలో స్వామివారికి భక్తులు కానుకల రూపంలో సమర్పించిన ఆభరణాల లెక్కలు, వాటి విలువ నిర్ధారణ చేపట్టనున్నారు. కొత్తకొండ యూనియన్ బ్యాంకు లోని మూడు లాకర్లలో స్వామివారి ఆభరణాల భద్రతపై భక్తులకు అనేక సందేహాలు ఉన్నాయి. నేటితో ఆభరణాల లెక్కల పరంగా అనుమానాలు వీడనున్నాయో.. లేదో చూడాలి మరి.



## ఖర్గే సభ విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులకు దిశానిర్దేశం చేసిన నేతలు



పాలకుర్తి జూలై 03 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో నియోజకవర్గానికి చెందిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు,గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.నేడు హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరగబోయే జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారి బహిరంగ సభను విజయవంతం చేయడానికి అవసరమైన చర్యలపై ఈ సమావేశంలో చర్చ జరిగింది.ఈ సమావేశంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ దుద్దిళ్ల శ్రీను బాబు,పల్లె శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై,కార్యకర్తల ఉత్సాహాన్ని మరింత పెంచేలా ప్రేరణ ఇచ్చారు.ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ జాతీయ నాయకుడు ఖర్గే గారి సభ మన రాష్ట్రానికి,పార్టీ భవిష్యత్తుకు ఎంతో కీలకమైందని,ఇది కేవలం ఒక సభ మాత్రమే కాదు,ఇది ప్రజలతో మమేకమయ్యే మహా సమ్మేళనమని,ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు హైదరాబాద్‌కు చేరుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు,మహిళా కార్యకర్తలు విస్తృతంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, సురేష్ నాయక్,నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల ముఖ్య నాయకులు, యువజన సంఘము నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కార్యదర్శి పై దాడి పట్ల నిరసన...



కేసముద్రం,జూలై 3: మహబూబ్ నగర్ వ్యవసాయ మార్కెట్ నందు బుధవారం హమాలీ యూనిఫారం విషయమై మార్కెట్ కార్యదర్శిపై వైస్ ఛైర్మన్ చేసిన దాడిని ఖండిస్తూ మధ్యాహ్న భోజన విరామ సమయంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ నందు వివిధ హోదాలలో పనిచేస్తున్న సిబ్బంది అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యదర్శిపై దాడికి పాల్పడిన వైస్ ఛైర్మన్ పై కేసు నమోదు చేయాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి కె. అమరలింగేశ్వర రావు, గ్రేడ్ 3 కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, ఇతర సిబ్బంది, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

## నేడు పాలకుర్తి లో మాజీ మంత్రి ఎర్రబెల్లి జన్మదిన వేడుకలు

పాలకుర్తి జూలై 03 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తలో నేడు ఉదయం 10:00 గంటలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు జరుగుతాయని బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేక్ కటింగ్ మరియు మహా అన్నదాన కార్యక్రమం,ప్రభుత్వ ఆస్పత్రి లో పండ్ల %ఒ% పంపిణీ ల కార్యక్రమాలు ఉన్నాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి అభిమానులు,శ్రేయోభిలాషులు బి. ఆర్. యస్ పార్టీ కుటుంబసభ్యులు,మండల,గ్రామ పార్టీ ముఖ్యనాయకులు,గ్రామ పార్టీ ఇంచార్జిలు,తాజా మాజీ సర్పంచ్లు %ఒ%ఎంపీటీసీలు,గ్రామ పార్టీ అధ్యక్షులు %ఒ% కార్యదర్శులు,మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు,మాజీ రైతు కోఆర్డినేటర్లు,సొసైటీ డైరెక్టర్లు, యూత్ నాయకులు,సోషల్ మీడియా నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వ్యవసాయ పంట క్షేత్రాలను సందర్శించిన వ్యవసాయ శాఖ అధికారులు...



కేసముద్రం జూలై 3:కేసముద్రం మండలంలోని వెంకటగిరి,చంద్రు తండ, మహమూద్ పట్నం, కేసముద్రం విలేజ్ గ్రామాలలోని వ్యవసాయ పంట క్షేత్రాలను సహాయ వ్యవసాయ సంచాలకులు మహబూబాబాద్ డివిజన్ అజ్మీర శ్రీనివాసరావు,కేసముద్రం మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి. వెంకన్న,వ్యవసాయ విస్తరణ అధికారులతో కలిసి రైతులకు పలు సలహాలు సూచనలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సోదరులు పంట అవసరాలకు మేరకు మాత్రమే యూరియా, ఇతర ఎరువులను వినియోగించాలని సూచించారు.అధిక మోతాదులో ఎరువుల వాడకం వలన భూమి దెబ్బ తినడమే కాకుండా, రైతులకు అధిక ఖర్చులు పెరిగి నష్టాలు వస్తాయని తెలిపారు.యూరియాకు బదులుగా నానో యూరియా వాడకాన్ని రైతులు అలవాటు చేసుకోవాలని,అదేవిధంగా పచ్చిరొట్ట ఎరువులు , పశువుల ఎరువులు, చెరువు మట్టి వినియోగాన్ని పెంచి భూసారని కాపాడాలని సూచించారు. అనంతరం పత్తి,వరి నారుమడులను, జీలుగా వేసిన పంట క్షేత్రాలను సందర్శించి పురుగుమందుల వినియోగం,వివిధ పంటలలో ఆశించే చీడపీడల నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు.అదేవిధంగా రైతులు మూస పద్ధతులను విడనాడి, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి ఇచ్చి కోతుల బెడద లేని ఆయిల్ ఫామ్ పంట వైపు మొగ్గు చూపాలని సూచించారు.

కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న మండలంలోని ప్రతి రైతు సెంట్రల్ గవర్నమెంట్ ప్రవేశ పెట్టిన ఫామ్ రిజిస్ట్రీ కార్యక్రమం లో పాల్గొని వారికి ఉన్నటువంటి భూమి వివరాలు, ఆధార్ వివరాలు, మొబైల్ నెంబర్ కు అనుసంధానం చేసుకొని ఆయా కస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులచే ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేసుకుని 11 అంకెల ప్రత్యేక రైతు గుర్తింపు ఐడిని పొందాలని వారు సూచించారు. ఈ యొక్క ఐడి సెంట్రల్ గవర్నమెంట్ ప్రవేశపెట్టే ప్రతి పథకానికి అనుసంధానం అవుతుంది కాబట్టి ప్రతి రైతు ఫామ్ రిజిస్టర్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, ఎం శ్రీనివాస్,డి రాజేందర్, కే రవి వర్మ,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు

### అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఆరు ట్రాక్టర్లు సీజ్, కేసు నమోదు తహశీల్దార్ ఆడెపు అండాలుఎస్సై ఊర సృజన్ కుమార్



దేవరుప్పుల జులై 03 మేజర్ న్యూస్ (సూర్య):గురువారం దేవరుప్పుల మండల కేంద్రంలోని వాగు నుండి నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఆరు ట్రాక్టర్లను స్థానిక తహశీల్దార్ ఆడెపు అండాలు సమక్షంలో సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని స్థానిక ఎస్సై ఊర సృజన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ అభివృద్ధి పనులలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు తహశీల్దార్ కార్యాలయం నుండి అనుమతులు ఇవ్వగా నిబంధనలకు విరుద్ధంగా ఉదయం 8 గంటలకే వాగులోకి దిగి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ఆరు ట్రాక్టర్లను స్థానిక ఎస్సై సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలోని నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవకాశాలను అందిపుచ్చుకుంటూ భవిష్యత్ కు బాటలు వేసుకోవాలి




### ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి .రమాదేవి

ఆత్మకూరు జులై 03,మెజార్ న్యూస్ (సూర్య):ప్రభుత్వ జూనియర్ కళాశాల హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి ఆధ్వర్యంలో నూతనంగా 2025 - 26 విద్యా సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేస్తూ. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి మాట్లాడుతూ ఆత్మకూరు కళాశాలలో ఉన్నటువంటి సదుపాయాలను విద్యార్థిని, విద్యార్థులు సంపూర్ణంగా ఉపయోగించుకొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలియజేసారు. అంతేకాకుండా ఈ విద్యా సంవత్సరం నుండి ఎంపీసీ, బైపిసి గ్రూపులు కూడా రావడం వలన పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు ప్రవేశాలు తీసుకునేలా విద్యార్థులందరూ తమ తోటి విద్యార్థులకు తెలియజేసి గ్రామీణ పేద విద్యార్థులను ఆత్మకూరు కళాశాలలో చేర్పించాలని మోటివేషన్ చేసినట్లు తెలిపారు

# తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని డైరీలు అందజేత

**విద్యార్థులకు డైరీలు అందజేసిన ఉపాధ్యాయురాలు ఐలేని చైతన్యకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య**

దేవరుప్పుల జూలై 3 మేజర్ న్యూస్ (సూర్య):కార్పోరేట్ పాఠశాలల్లోని విద్యార్థుల కంటే మెరుగైన విద్యనందించాలనే సదుద్దేశంతో పాఠశాల తరగతిలో నిర్వహించే కార్యక్రమాలు, బోధించే పాఠ్యాంశాలు పిల్లలు ఇంటి దగ్గర చేయవలసిన ఇంటి పనిని ప్రతి రోజు తల్లిదండ్రులకు చేరవేసి పిల్లల పట్ల తల్లితండ్రులు శ్రద్ధ వహించే విదంగా గురువారం ఎంపీపీఎస్ సింగరాజుపల్లిలో 53 మంది విదార్థినీ విధ్యార్థులకు దినచర్య పుస్తకాలను (డైరీలు) ప్రవేశ పెట్టడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య తెలిపారు. ఈ దినచర్య పుస్తకాన్ని తల్లితండ్రులు ప్రతిరోజు పరిశీలించి విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరించాలని విద్యార్థులు ఉపాధ్యయులు చెప్పే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని చదువుకొని ఉన్నత పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ డైరీల కొనుగోలుకు అయిన మొత్తం ఖర్చును పాఠశాల ఉపాధ్యాయురాలు ఐలేని చైతన్య అందజేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు మాధవి చైతన్య సునిత శ్రావణి పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోఉచిత కంటి వైద్య శిబిరం

### బ్రాంచ్ మేనేజర్ నవీన్



ఆత్మకూరు జులై 3 మేజర్ న్యూస్ (సూర్య)': హనుమకొండ జిల్లాలోని ఆత్మకూరు ఆత్మకూరు మండల కేంద్రంలో ఉన్నటువంటి కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు బ్రాంచ్ మేనేజర్ నవీన్ తెలియజేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శరత్ కంటి ఆసుపత్రి వైద్య బృందంతో ఖాతాదారులకు గ్రామస్తులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి కంటి జబ్బులు ఉన్న వారిని గుర్తించడం జరుగుతుందన్నారు వారికి అద్దాలు మందులు అందజేస్తామన్నారు కంటి ఆపరేషన్ చికిత్సలు అవసరమైన వారికి శరత్ కంటి ఆసుపత్రిలో వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నోరు అదుపులో పెట్టుకో ఎర్రబెల్లి



ఎనమాముల జూలై 3 మేజర్ న్యూస్ సూర్య వర్ధన్నపేట శాసనసభ సభ్యులు కె ఆర్ నాగరాజు పైన అసత్యపు మాటలు మాట్లాడుతూ  అసందర్భంగా అవాకులు చెవాకులు మాట్లాడితే ఊరుకునిది లేదని వర్ధన్నపేట నిజయోకవర్గం లో పార్టీలకు అతీతంగా అందరి ప్రజలకు అభివృద్ధి లో భాగస్వామ్యం చేస్తూ సంక్షేమ పథకాలను అందరికీ అందిస్తున్న వర్ధన్నపేట శాసనసభ సభ్యులు కె ఆర్ నాగరాజు ను పల్లెత్తూ మాట అన్న ఊరుకునేది లేదని వరంగల్ 3 డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జన్ను అరుణాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన  ఎర్రబెల్లి దయాకర్ ఖబడ్దార్ అంటూ తీవ్రంగా హెచ్చరించారు. ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తల పై ఇంకోసారి అసత్యపు ఆరోపణలు చేసే బి ఆర్ ఎస్ నాయకులకు తగిన బుద్ధి చెపుతారని  అన్నారు.

## ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ సభను విజయవంతం చేయాలి.

### .పిసీసీ సోషల్ మీడియా మాజీ రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్



ఎనుమాముల, జూలై 03, మేజర్ న్యూస్ సూర్య, గ్రేటర్ వరంగల్ 14 వ డివిజన్ ఏనుమాముల ఎన్టీఆర్ నగర్ లో మీడియా సమావేశం గురువారం ఏర్పాటు చేసిన పీసీసీ సోషల్ మీడియా మాజీ రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ మాట్లాడతతూ హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరుగనున్న ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వర్ధన్నపేట నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు భారీగా పాల్గొనాలని మహేష్ అన్నారు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జై బాపు జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ మండల అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళన బహిరంగ సభలో పాల్గొనాలన్నారు .దేశంలోనే తొలిసారిగా గ్రామస్థాయి కాంగ్రెస్ అధ్యక్షులతో ఏఐసిసి అధ్యక్షుడు నేరుగా సమావేశం కానుండడం ఎంతో విశిష్టమైన ఘటనగా అని అన్నారు.సభకు హాజరయ్యే గ్రామ మండల నాయకులు సమన్వయంతో ముందుగానే రావాలని సూచించారు.రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు.

## ఉద్యమ నాయకునికి ఘన నివాళులు అర్పించిన టియుడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల కమిటీ.



కొత్త గూడ జూలై 03 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలంలో సుదీర్ఘకాలంగా సిపిఎ ( ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీలో క్రియాశీలక పాత్రను పోషించి, పేద ప్రజల కొరకు రాజిలేని పోరాటాలు చేస్తూ అనారోగ్య కారణంగా చికిత్స పొందుతూ నేడు మరణించిన కామ్రేడ్ యాదగిరి యుగంధర్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియపరచిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయూ) మండల అధ్యక్షుడు ఎస్.కె. సల్మాన్ పాషా, జిల్లా నాయకులు మహమ్మద్ అజ్మీర్,ప్రధాన కార్యదర్శి ప్రేమ్ సాగర్, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, ఉబ్బని శ్రీహరి,గంగిశెట్టి రాకేష్ శర్మ,రాజు కుమార్, చాపల శ్రీనివాస్,భిక్షపతి,దామెర అశోక్, తదితరులు పాల్గొని పూలదండ వేసి నివాళులు అర్పించారు.కామ్రేడ్ యాదగిరి యుగంధర్ ప్రజాస్వామిక తెలంగాణ కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం యాదగిరి యుగంధర్ ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని, ఆశయ సాధన కోసం అసువులు బాసిన ప్రజాయోధుడికి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) కొత్తగూడ మండల కమిటీ పక్షాన జోహార్లు అర్పిస్తోందని , యాదగిరి యుగంధర్ కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం అని ఐజేయూ మండలాధ్యక్షులు సల్మాన్ పాషా అన్నారు.

# నానో యురియా వాడకం పై రైతులకు అవగాహన.



### -మండల వ్యవసాయ అధికారి రాంజీ.

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జులై 3.బయ్యారం మండల కేంద్రంలోని గురువారం సొసైటీ ఆవరణలో ఏర్పాటు చేసిన నానో యురియా వాడకంపై అవగాహన కార్యక్రమంలో బయ్యారం మండల వ్యవసాయ అధికారి రాంజీ మాట్లాడుతు నానో సాంకేతికత ఎరువుల తయారీలో సరికొత్త విప్లవానికి నాంది పలికిందనీ పంటల సాగులో కీలకమైన యూరియా తయారీలో ఇపుడు నానో టెక్నాలజీ నూతన ఉత్పత్తి చెయ్యడం జరుగుతుందనీ అన్నారు.బస్తాలో పట్టే ఎరువుని కేవలం అరచేతిలో పట్టుకునీ వెళ్లే బాటిల్లో నిక్షిప్తం చేసి రైతుల చెంతకు తీసుకొస్తున్నారన్నారు.యూరియాను గుళికల రూపంలో నుంచి ద్రవరూపంలోకి మార్చడం వల్ల జరిగే ప్రయోజనాలపై జరిగిన కసరత్తు తర్వాత అందుబాటులోకి వచ్చింది నానో యూరియా.అర లీటరు(500ఎంఎల్) బాటిళ్లు ప్రస్తుతం అందుబాటులోకి వచ్చాయి.

రూ.240 నానో యురియా.ఇది 45కిలోల యూరియా బస్తాకు సమానం: దీని ధర రూ.240.ఇది 45కిలోల యూరియా బస్తాకు సమానం.45 కిలోల బస్తా తయారీకి రూ.1000లుపైగా ఖర్చవుతుండగా రూ.266.50కు రైతులకు విక్రయించి మిగిలిన మొత్తాన్ని కేంద్రం రాయితీగా అందిస్తోంది.ఈ నేపథ్యంలో యూరియా తయారీలో స్వయంసమృద్ధి సాధించేందుకు నానోయూరియాను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందనీ అన్నారు.నానో యూరియాతో ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని అవి నానోయూరియా రవాణా, నిల్వ సులభం.తయారీ తేదీ నుంచి ఏడాది పని చేస్తుంది.పంట ఉత్పాదకతను 8శాతం పెంచుతుంది.కొంత కాలవ్యవధిలో గ్రీన్‌హౌస్ గ్యాస్ ఉద్గారాలను తగ్గించవచ్చనీ అన్నారు.ఈ కార్యక్రమం రైతులు పాల్గొన్నారు.

# సభ ప్రాంగణాన్ని పరిశీలించి పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే డా మురళీ నాయక్





మహబూబాబాద్ జులై 03మేజర్ న్యూస్ (సూర్య)ఈ నెల 06న పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి మహబూబాబాద్ నియోజకవర్గనికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు విచ్చేస్తున్న సందర్భంగా గురువారం సభ ఏర్పాట్లను మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ సభకి వచ్చే ప్రజలకి ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీడ ఉండేలా హ్యాంగర్ లు,చల్లని త్రాగునీరు ఏర్పాటు చేయాలని తెలిపారు. అధికంగా వాహనాలు వస్తాయి కాబట్టి ట్రాఫిక్ ని నియంత్రించాలని పార్కింగ్ స్థలాలకి అప్రోచ్ రోడ్లు శనివారంలోగా పూర్తి చేయాలన్నారు.తదుపరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో అధికారులకు పలు సూచనలు చేసారు. ప్రజలకు మజ్జిగ, చల్లని త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు.పోలీసు బందోబస్త్, ట్రాఫిక్ నియంత్రణ చాల ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల నాయకులు,పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.